సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 17 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 19



# జల్సాల కోసం బైక్ చోరీలు



18 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

రద్దీ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు

7 లో



# భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు పోరాడుతున్న కాంగ్రెస్

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే పార్టీ కాంగ్రెస్

అంబేద్కర్ కు నివాళులర్పించలేని నాయకుడు కేసిఆర్

రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి, ఏప్రిల్ 16(మేజర్ న్యూస్ సూర్య): భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాడు తోందని, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం భీమదేవరపల్లి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి మండలం లో మొబైల్ చేపల విక్రయ వాహనాన్ని, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మా ట్లాడుతూ.. అంబేద్కర్ జయంతిని మిగతా 2లో..



# కెసిఆరె తెలంగాణకు శ్రీ రామరక్ష..!

పాలకుర్తి సత్తా చూపిద్దాం

స్థానిక ఎన్నికలు పెట్టే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదు..!

అబద్ధాలు అంటేనే కాంగ్రెస్ అడ్డా

రజతోత్సవ సభను విజయవంతం చేయండి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ శ్రీరామరక్ష అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు పాలకుర్తి మండల కేంద్రంలో శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్లో జరిగిన సన్నాహక సమావేశానికి మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ అధ్యక్షత వహించిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మిగతా 5లో..



# భీభత్సం....



నేలరాలిన ఆశలు

పంట చేతికొచ్చిన వేళ నేలపాలు

నేలకొరిగిన చెట్లు

నష్టాలపాలైన రైతులు

మార్కెట్ లో తడిసి ముద్దైన ధాన్యం

నిలిచిన పోయిన విద్యుత్

దోమల స్వైర విహారం

పరకాల, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ సూర్య, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో పరకాల లో గాలి వాన భీభత్సం సృష్టించింది. మంగళవారం రాత్రి పరకాల, పరకాల డివి జన్ పరిధిలో ఈదురు గాలులతో కూడిన వర్షానికి అన్న దాతలు ఆగమయ్యారు. రైతుల ఆశలు నేలరాలాయి. పంట చేతి కొచ్చిన వేళ నేలపాలు కావడంతో మిగతా 2లో..

# సన్నబువ్వతో పేదల ఇంట్లో సంబరాలు

- త్వరలో ఇందిరమ్మ అభయహస్తం పేరుతో 9 రకాల సరుకులు
- రాష్ట్రాలకు దిక్సూచిగా సన్నబియ్యం పథకం
- సన్నబియ్యం సరఫరాలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు
- పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాష్ రెడ్డి
- సన్నబువ్వ లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే,కలెక్టర్

2 లో




# భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు పోరాడుతున్న కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి..

పురస్కరించుకొని కనీసం ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించలేని నాయకుడు కెసిఆర్ అని ఎద్దేవ చేశారు. రైతులు ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని అమ్మాలని సూచించారు. సన్న వడ్లకు ఈసారి కూడా రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. ఉగాది పండుగ నుండి దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. తెలంగాణలోని ప్రతిబిడ్డ సన్న బియ్యం తింటున్నారని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో భీమదేవరపల్లి మండలంలో సన్న బియ్యం భోజనాలు చేద్దామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 కి గ్యాస్, రైతులకు రూ.2 లక్షల లోపు రైతు రుణమాఫీ, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల పంపిణీ తదితర పథకాలను ప్రభుత్వం దిగ్విజయంగా కొనసాగిస్తుందన్నారు. పైలెట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు మొదటి విడత డబ్బులు జమ చేసామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో రాజకీయ ప్రమేయం ఉండదని, పారదర్శకంగా ఇండ్ల ఎంపిక జరుగుతుందని, అర్హులందరికీ ఇండ్లు వస్తాయని అన్నారు. గ్రామసభల్లో ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులను ఎంపిక చేస్తామన్నారు. రాష్ట్రంలో భూ భారతి కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. భూ భారతి పథకంపై రైతులకు త్వరలో అవగాహన కల్పిస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసామని, త్వరలో పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపడతామన్నారు. కుల గణన పూర్తి చేసామని, బీసీ రిజర్వేషన్లు పెంచామని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా ఫిష్ వెహికల్, సోలార, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. గౌరవెల్లి కాలువల నిర్మాణ పనుల భూ సేకరణకు రైతులు సహకరించాలని కోరారు. త్వరలో కాలువల నిర్మాణం పూర్తి చేసి సాగునీరు అందిస్తామన్నారు. ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి లాగానే ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జంక్షన్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పీ వీ స్వగ్రామమైన వంగరలో కేంద్రమంత్రి బండి సంజయ్ సహకారంతో నవోదయ పాఠశాల తీసుకువస్తామని, త్వరలో పీవీ స్మృతి వనం పనులను పూర్తి చేస్తామన్నారు. భీమదేవరపల్లి మండలంలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. మండలంలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం భీమదేవరపల్లి మండలంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. మండలంలో మంజూరైన 16 కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, నాయకులు కొలుగూరి రాజు,



ఊసకోయిల ప్రకాష్, ఆదరి రవీందర్, కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, మాచర్ల సదానందం, గజ్జల రమేష్, గజ్జల సురేష్, పోగుల శ్రీకాంత్, గుడికందుల రాజు, దస్తరి శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.







# భీభత్సం...

మొదటి పేజీ తరువాయి..

రైతులు బోరుమంటున్నారు. పరకాల లో గాలి వాన భీభత్సవంతో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. అంతేకాకుండా ఉమ్మడి జిల్లాలో పలు గ్రామాల్లో కొత కొచ్చిన వరి పొలాల్లో వర్షపు నీరు చేరడంతో పంట పూర్తిగా దెబ్బతింది. కల్లాల్లో ఆరబోసిన మిర్చి కళ్లేదుటే కొట్టుకు పోయింది. తీవ్ర వైన గాలులకు ఇంటి పై కప్పు రేకులు ఎగిరి పోవడంతో నిలువ నీడ కరువైంది. విక్రయానికి తీసుక వచ్చిన ధాన్యం తడిసి ముద్ద కావడంతో రైతులు బోరుమం టున్నారు. వరి, మొక్కజోన్న,, మామిడి తోటలు దెబ్బ తిన్నాయి. వరి పంట నేలవాలడంతో పాటు ధాన్యం నేలరాలింది. పంట చేతికొచ్చే తరుణంలోనే మాయ దారి వర్షం నట్టేట ముంచిందని రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ఇదిలా ఉండగా మిర్చి కాయలను కోత కోసి కల్లాల వద్ద ఆరబెట్టగా తడిసి పోయింది. దీంతో మిరప కాయలు మచ్చలు రావడం, తొడిమె ఊడిపోవడం వల్ల మార్కెట్ లో డిమాండ ఉండబోదని రైతులు ఆందోళన చెందుతున్నారు. మామిడి తోటల్లోని కాయలు సైతం గాలి వానకు రాలిపోయాయి. పంటల పెట్టుబడికి తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికి వచ్చిన పంటలు దెబ్బతినడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.

# సన్నబువ్వతో పేదల ఇంట్లో సంబరాలు



గీసుగొండ ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య): పేద్రప్రజల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.బుధవారం మండలకేంద్రంలో సన్నబియ్యం లబ్ధిదారుడు దౌడు సంపత్ రాజకుమారి ఇంట్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు.ఈ సందర్భంగా సన్నబియ్యం బువ్వ ఎలా ఉందని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఈసన్న బియ్యం పథకం ద్వారా పేదల కళ్లల్లో ఆనందం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.గతంలో దొడ్డు బియ్యంతో దళారులు,రైస్ మిల్లర్లు లాభం పొందారని గుర్తు చేశారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద ప్రజల ఆకలి గోస తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ అనేది గొప్ప వరమన్నారు.దేశ చరిత్రలోనే కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న నిర్ణయం పలు రాష్ట్రాలకు దిక్సూచిగా నిలుస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయమని ,సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.పేదలు సన్నబియ్యం తినాలనే లక్ష్యంతోనే సన్నబియ్యం పథకం ప్రారంభించినట్లు చెప్పారు.సన్నబియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.త్వరలో ఇందిరమ్మ అభయస్తం పేరుతో 9 రకాల సరుకుల కిట్లను పంపిణీ చేయబోతున్నాం అన్నారు .కార్యక్రమంలో తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్,ఎంపీడీవో కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



# పశువుల ఆరోగ్యం పట్ల రైతులు జాగ్రత్తలు పాటించాలి

### మండల పశువైద్యాధికారిని డాక్టర్ శృతి

రాయపర్తి ఏప్రిల్ 16(మేజర్ న్యూస్ సూర్య) : పశువుల ఆరోగ్యం పట్ల రైతులు మెలుకువలు పాటించి జాగ్రత్త లు తీసుకోవాలని మండల పశువైద్యాధికారిని డాక్టర్ శృతి కోరారు బుధవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని మండల పశువైద్యాధికారిని శృతి ఆధ్వర్యంలో తన బృందం తో కలిసి గ్రామంలోని పర్యటించి పశువులు గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు ఈ సందర్భంగా వైద్యాధికారిని శృతి మాట్లాడుతూ పశువులు గేదెలు గోర్లు కోళ్ల పెంపకం వాటి యొక్కఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన మెలకువలను రైతులకు వివరించారు వేసవి కాలంలో వాటికి త్రాగునీరు సమృద్ధిగా అందించాలని ఎక్కువగా ఎండ తగలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు పశువుల ఆరోగ్యం పట్ల ఏమైనా సమస్యలు వస్తే వెంటనే పశువైద్యాధికారులను సంప్రదించి వైద్య సదుపాయాలు పొందాలని ఆమె కోరారు ఆమె వెంట పశువైద్య బృందం ఎల్ ఎస్ ఏ లు సుమన్ చిత్ర వెంకటయ్య వి ఏ గణేష్ ఓఎస్ కపిల్ గోపాలమిత్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రేషన్ షాపులో మోడీ ఫోటో పెట్టాలి

### 15 డివిజన్ బీజేపీ అధ్యక్షులు - ల్యాదల్ల ప్రభాకర్



గీసుగొండ ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి లబ్ధిపొందేలా అవగాహన కల్పించాలని 15 డివిజన్ బిజెపి అధ్యక్షులు ల్యాదల్ల ప్రభాకర్ అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ 15 డివిజన్ గొర్రెకుంట లో గావ్ ఛలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు ల్యాదల్ల ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న పరిపాలన,11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.రేషన్ షాపులో నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని ,పేదలకు కేంద్ర ప్రభుత్వం ద్వారానే సన్న బియ్యం అందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బిళ్ళ రమేష్,రాధరపు మల్లికార్జున్, గుండె బోయిన రంజిత్,పిల్లల రవీందర్ గౌడ్,జెల్ల నాగరాజ్, బందెల రేణుక,ల్యదేళ్ల సంద్య,బందెల లలిత తదితరులు పాల్గొన్నారు.

# కాపురం గ్రామంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏఎమ్మార్ ప్రాజెక్టు వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి

మల్హార్, ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల లోని ఆమ్లెట్ గ్రామమైన కాపురంలో నాలుగు రోజులుగా బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా జరుతున్నాయి. బుధవారం వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ బొడ్రాయిని ప్రతిష్ఠించారు. ప్రతిష్టాపన ఉత్సవాల్లో భాగంగా ఏఎమ్మార్ ప్రాజెక్టు వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ జనరల్






మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దల సమక్షంలో వివిధ పూజా కార్యక్రమాలైన అగ్నిప్రతిష్ఠాపర, చండీహోమం, బొడ్రాయి ఊరేగింపు, అభిషేకం తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించి మొక్కలు సమర్పించారు. కార్యక్రమంలో ఏఎమ్మార్ అధికారులు, కాపురం గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మాక్ అసెంబ్లీ మరియు పోటీ పరీక్షల అవగాహన కార్యక్రమం

ఏటూరునాగారం. ఏప్రిల్ 16.మేజర్ న్యూస్ సూర్య : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూర్ నాగారంలో బుధవారం రోజున కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం మరియు కాంపిటీటివ్ సెల్ ల సంయుక్త సారధ్యంలో మాక్ అసెంబ్లీ మరియు వివిధ పోటీ పరీక్షల పై అవగాహన కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమము కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక అధ్యక్షత వహించి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి ప్రసంగిస్తూ డిగ్రీ కళాశాల అసెంబ్లీ ప్రాంగణంలోకనిపించిందని, విద్యార్థులందరూ రాజకీయ ప్రసంగాలతో మార్మోగించారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు రిసోర్స్ పర్సన్ గా హాజరైన ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం





విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన అర్హతలు, సిలబస్ మరియు పరీక్షల నిర్వహణ విధానము మరియు వివిధ పోటీ పరీక్షల విషయాలపై సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగాధిపతి కె.రమేష్, కాంపిటీటివ్ సెల్ ఇన్చార్జి డాక్టర్ డి నవీన్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సిహెచ్ వెంకటయ్య, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి జ్యోతి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, సంపత్, భాస్కర్, అభిలాష్, జీవవేణి, మున్ని, సుమలత, భావన, శేఖర్ తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర బృందము మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ సిపి.సాయి చైతన్యను కలిసిన కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ








భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 16 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా సిపిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఆలయ చిత్రపటాన్ని బహూకరించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి



## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 16 మేజర్ న్యూస్:భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని మండలస్థాయిలో కార్యక్రమాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి సమావేశపు హాల్లో తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, గిర్దావర్లతో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలపై రూపొందించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహణకు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు ప్రతి మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అవగాహన సదస్సులకు అధిక సంఖ్యలో ప్రజలు వచ్చేలా గ్రామాల్లో పోచారం నిర్వహించాలని సూచించారు. రెవెన్యూ శాఖలో పని చేసే ప్రతి ఉద్యోగికి ఈ నూతన చట్టంపై సమగ్రమైన, స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రజలు కార్యాలయాలకు వచ్చినపుడు, వారికి చట్టం యొక్క నిబంధనలు, ప్రయోజనాలు సులభంగా అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో భూ భారతి హెల్ప్ డెస్కు ఏర్పాటు చేసి ప్రజలకు సహాయతను అందచేయాలని ఆదేశించారు. గతంలో ఉన్న ధరణి స్థానంలో ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తెచ్చిన భూ భారతి చట్టం విధి విధానాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టం ... రైతుల చుట్టం₹ అనే నాలుగు పేజీలతో కూడిన పుస్తకాన్ని తహసీల్దార్లకు అందచేశారు.అంతకు ముందు భూ భారతి చట్టం యొక్క విధి విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని మండలాల తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, గిర్దావర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



భీమదేవరపల్లి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ సూర్య: మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి లో పలువురు లబ్ధిదారులకు చెందిన నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ఇండ్ల నిర్మాణం చేపట్టి ఎన్ని రోజులు అవుతుందని, నిర్మాణానికి మెటీరియల్ ఎక్కడి నుండి తెచ్చుకుంటున్నారని, ఇప్పటివరకు ఎంత ఖర్చయిందని, ఎంత విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టారని గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులను కలెక్టర్ వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకునే విధంగా చూడాలన్నారు. బేస్మెంట్ పూర్తయిన ఇండ్లకు రెండు రోజుల్లో లక్ష రూపాయల చొప్పున లబ్ధిదారుల ఖాతాల్లో జమా చేయనున్నట్లు తెలిపారు. గ్రామానికి ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయని, ఇప్పటివరకు ఎన్ని ప్రారంభమయ్యాయి అని ఎంపీడీవో వీరేశంను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధి దారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఎంపీడీవో ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.





## కిటెక్స్ కంపెనీని సందర్శించిన ఎమ్మెల్యే రేవూరి,కలెక్టర్ సత్య శారద

### స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలని కంపెనీ ప్రతినిధికి సూచించిన ఎమ్మెల్యే

### అత్యుత్సాహం ప్రదర్శించిన కిటెక్స్ సెక్యూరిటీ సిబ్బంది



గీసుగొండ ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య): కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కిటెక్స్ కంపెనినీ బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,తహసిల్దార్ రియాజుద్దీన్ సందర్శించారు. కాగా జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే రేవూరి వాహనంలో వస్తున్న క్రమంలో కిటిక్స్ కంపెనీ సెక్యూరిటీ సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించారు.ఇదే సమయంలో కంపెనీ ప్రతినిధి మనోజ్ కుమార్ వచ్చి ఎమ్మెల్యే రేవూరి,జిల్లా కలెక్టర్ సత్య శారద కు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కిటిక్స్ కంపెనీలో జరుగుతున్న పనులు,మెటీరియల్,మిషనరీని కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు.అనంతరం రిక్రూట్మెంట్ విధానం,ఎప్పటి నుంచి ఉద్యోగాలు కల్పిస్తారు,పనులు ఎప్పటి వరకు పూర్తవుతాయి తదితర విషయాలను కంపెనీ ప్రతినిధి మనోజ్ కుమార్ ను ఎమ్మెల్యే రేవూరి అడిగి తెలుసుకున్నారు.స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు కల్పించాలని కంపెనీ ప్రతినిధి మనోజ్ కుమార్ కు ఎమ్మెల్యే సూచించారు.మరికొద్ది రోజుల్లోనే పనులు పూర్తి చేసి ఉద్యోగులను నియమిస్తామని కంపెనీ ప్రతినిధి తెలిపారు.

## వేగవంతం గా స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులు పూర్తి చేయండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### నిర్మాణ పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించిన మేయర్



వరంగల్ టౌన్, ఏప్రిల్ 16 ,మేజర్ న్యూస్ సూర్య: వేగవంతం గా స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో ఇండోర్ స్టేడియం ప్రాంతం లో సుమారు రూ.1 కోటి 50 లక్షల అంచన వ్యయం తో నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను బుధవారం మేయర్ ఆకస్మికం గా తనిఖీ చేసి పనులు కొనసాగుతున్న తీరు పట్ల మేయర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులలో జాప్యం సరికాదని మేయర్ అన్నారు. పనులు త్వరితగతిన పుర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. స్విమ్మింగ్ పూల్ చుట్టు గ్రీనరీ ఏర్పాటు చేయాలని హార్టికల్టర్ అధికారిని మేయర్ ఆదేశించారు. కార్యక్రమంలో హెచ్ ఓ రమేష్, ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ రవి కుమార్, డి ఈ రాజ్ కుమార్, ఏ ఈ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి కూడలి పనులను త్వరగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ఎల్కతుర్తి (భీమదేవరపల్లి) ఏప్రిల్ 16(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కుడా ఆధ్వర్యంలో నిర్మించబడుతున్న ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులను, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జంక్షన్ అభివృద్ధి పనుల సుందరీకరణ పురోగతి గురించి కుడా పీ ఓ అజిత్ రెడ్డి, ఈ ఈ భీమ్ రావ్ లను అడిగి తెలుసుకున్నారు. జంక్షన్ నిర్మాణానికి సంబంధించిన మ్యాప్ లను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. జంక్షన్ నిర్మాణం, సుందరీకరణ పనులు దాదాపు



పూర్తయ్యాయని, మిగిలిన పనులను పది రోజుల్లో పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఫౌంటెన్ నిర్మాణం, గ్రీనరీ ఏర్పాటు, శిల్పాలు, విద్యుత్ లైట్లు, హై మాస్ట్ లైట్లు, సైన్ బోర్డులు, జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు ఇతర అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎల్కతుర్తి బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి



క్యాంటీన్ కలెక్టర్ పరిశీలించారు. ఇందులో ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్టీసీ డిఎం ధరమ్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.



# కెసిఆరె తెలంగాణకు శ్రీ రామరక్ష..!

మొదటి పేజీ తరువాయి..

మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించబోతున్నామని ఈ సభకు ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.27 న జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు ముఖ్య కార్యకర్తలు తరలిరావాలని,ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని ఈ సభను విజయవంతం చేయాలి తెలిపారు.నేడు రాష్ట్ర ప్రభుత్వం పాలన ఎలా ఉందో ప్రజల్లో చర్చ నడుస్తుందని తెలిపారు.పార్టీ రజతోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగరవేయాలని తెలిపారు.గ్రామ పంచాయతీ రాజ్ వ్యవస్థ పూర్తిగా పడకేసిందని,మనం ఉన్నప్పుడు పచ్చగా కళకళలాడిన పల్లే ప్రకృతి వనం ఇప్పుడు ఎండిపోయాయి తెలిపారు.పల్లె ప్రకృతి వనాలు నరికేసిన పట్టించుకునే నాథుడు లేడని అన్నారు.కళ్యాణ లక్ష్మి పథకం కింద మనం చీరతో పాటు లక్ష చెక్కు ఇచ్చే వాళ్ళంమని తెలిపారు.అధికారంలోకి రావడం కోసం దళితులకు,రైతులకు మాయ మాటలు చెప్పిరని, పట్టణ ప్రాంతాల్లో అభి వృద్ధి మీద ప్రణాళిక లేదని,పారిశుధ్యం మీద శ్రద్ధ లేదని తెలిపారు.కేసీఆర్ ఆనవాళ్లు చెరుపు దాం అనే ఆరాటమే తప్పితే అభివృద్ధి మీద దృష్టి లేదని,రైతు బంధు లేదు,రుణమాఫి లేదు పూర్తిగా అమలు కాలేదని ఒకప్పుడు సక్రమం గా వచ్చిన రైతుబంధు ఇప్పుడు ఎందుకు రావడం లేదని, అన్నారు ఇది వాయిదాల ప్రభుత్వం తప్ప అభివృద్ధి చేసే ప్రభుత్వం కాదని తెలిపారు.ప్రజలు,రైతులు రైతు కూలీల ఇలా అన్ని వర్గాల్లో ఈ ప్రభుత్వం మీద వ్యతిరేకత వచ్చిందని,తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది కేసీఆర్ కేటీఆర్ మాత్రమే తెలిపారు.తదనంతరం రజోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిసిసి మాజీ చైర్మన్ ధారావత్ గాంధీ నాయక్,పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, పాలకుర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారు పోతుల వేణు, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పాము శ్రీనివాస్, జరుపుల బాలు నాయక్, గుగ్గిల యాకయ్య, ఎండి వహీద్, బానోత్ యాకుబ్ నాయక్, జోగు గోపి, గర్వందుల మల్లేష్, వేన్నమనేని మురళీధర్ రావు, మాటూరి యాకయ్య, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మండల నాయకులు,పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# అన్నదాతల.. ఆశలు ఆవిరి

### వడగండ్ల వానతో నేల రాలిన వరి, మామిడి తడిసిన మిర్చి పంటలు

మల్హార్, ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వడగళ్ల వానతో అన్నదాతలకు అపార నష్టం వాటిల్లింది. మండల కేంద్రమైన తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల, చిన్నతూండ్ల, కొయ్యూరు, వల్లెంకుంట,



కొయ్యూరు, ఎడ్లపల్లి, రుద్రారం, నాచారం, అన్సాన్ పల్లి గ్రామాల్లో వరి, మామిడి, మిర్చి పంటలు భారీ ఈదురుగాలులతో నేల రాలిన దుస్థితి నెలకొంది. దీంతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా వరి, మామిడి పంటలు దెబ్బతిని రైతులు లబోదిబోమంటున్నారు. పంట చేతికి రావడంతో అన్నదాతలు వరి ధాన్యాన్ని కళ్లలో, రోడ్ల పై ఆరబోశారు. ఒక్కసారిగా వర్షం రావడంతో ధాన్యం పూర్తిగా తడిచిపోయి తీవ్రం నష్టం వాటిల్లింది. మరోవైపు గాలివానకు పలు చోట్ల మామిడి చెట్లు విరిగి కాయలు నెలరాలలయి. లక్షలు పెట్టి సాగు చేస్తే చివరికి నష్టపోయే పరిస్థితి వచ్చిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా బోయిని రాజేశం తండ్రి పేరు రంగయ్య ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన రాజేశం ఏప్రిల్ 12 2025 రోజున ములుగు నుండి సల్వాయి గ్రామానికి బస్సులో వస్తుండగా బస్సులో బట్టలతోపాటు భువనగిరి యాదగిరిగుట్ట పరిసర ప్రాంతంలో కొనుగోలు చేసిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్ 12358/ 2013 మరియు 11277 /2014 ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు మర్చిపోవడం జరిగింది ఇందుకు సంబంధించి పర్సనల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఎవరికైనా దొరికిన యెడల రాజేశం గారిని సంప్రదించగలరు mobile no 8333858711 ఇటువంటి పత్రాలు ఎవరికి దొరికినా అవి చెల్లవు.



## అమ్మ పై ప్రేమతో పేదలకుచీరల పంపిణీ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 16 మేజర్ న్యూస్: కని పెంచి విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకురాలుగా చేసిన తల్లి జ్ఞాపకార్థంగా అమ్మే తన జీవిత సర్వస్వం అని ఆమె జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భర్త, కూతురు, కుమారులు, పేద మహిళలకు బుధవారం చీరలు పంపిణీ చేశారు. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా గొర్లవీడు గ్రామానికి చెందిన నరాల చిలకమ్మా నాలుగు సంవత్సరాల క్రితం మృతి చెందడంతో తన కూతురు నరాల కవిత , కుమారులు నరాలసాగర్ అర్జున్ లు పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తల్లి జ్ఞాపకార్థంగా పేద మహిళలకు 100 కుటుంబాలకు సుమారు లక్ష రూపాయల విలువైన చీరలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని ఇలాంటి సేవ కార్యక్రమాలు మరిన్ని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలకమ్మ భర్త నరాల పుల్లయ్య కూతురు అల్లుడు కవిత సంపత్ కుమారులు కోడల్లు సాగర్ శిరీష, అర్జున్ రమ ఆడబిడ్డలు అన్నదమ్ములు మనుమడు మనుమరాల్లు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమానికి అందరూ హాజరు కావాలి

### తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి

గణపురం రూరల్ ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై గురువారం నిర్వహించే అవగాహన సదస్సుకు పెద్ద సంఖ్యలో రైతులు ప్రజలు హాజరుకావాలని గణపురం తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి అన్నారు జిల్లా కలెక్టర్, రాహుల్ శర్మ ఆదేశాలతో ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో రైతులకు చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరు కానున్నట్లు తాసిల్దార్ తెలిపారు.

## శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ భూమికి హద్దులు ఏర్పాటు



స్టేషన్ ఘనపూర్(చిల్పూర్), ఏప్రిల్16,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయ భూమి గుట్ట చుట్టూరా గల భూమి సర్వే నెంబర్ (229/1)విస్తీర్ణం గల భూమినీ ఏడి మన్నెంకొండ బుధవారం సర్వే చేసి హద్దురాళ్ళు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణ అధికారిని బి.లక్ష్మీ ప్రసన్న, చైర్మెన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు రత్నాకర్ రెడ్డి, గణగోని రమేశ్, కొలిపాక రాజు, వేముల వెంకటేశ్వర్లు ,అర్చకులు బి.రవీందర్ శర్మ సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న ముఠా పట్టివేత

### ముగ్గురి అరెస్టు

### 11కిలోల 210 గ్రాముల గంజాయి పట్టివేత

### కేసు వివరాలు వెల్లడించిన భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి16 మేజర్ న్యూస్: జిల్లాలో నిషేధిత ఎండు గంజాయి రవాణా చేస్తున్న ముఠాను గణపురం పోలీసులు పక్క ప్రణాళికతో పట్టుకున్నట్లు భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. మంగళవారం సాయంత్రం గంజాయి రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు డీఎస్పీ ఆదేశాలతో చిట్యాల సిఐ మల్లేశ్ పర్యవేక్షణలో ఎస్ఐ అశోక్ తన సిబ్బందితో కలిసి రవినగర్ గ్రామ శివారులోని మంగలోని కుంట మత్తడి వద్ద మాటు వేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిలో గుర్రంపేటకు చెందిన ఆరెల్లి అఖిల్, చెల్పూర్ కు చెందిన ఆముదాల కార్తీక్, వరంగల్ జిల్లా వరికోల్ కు చెందిన ముస్కే రోహిత్ లు ఉండగా వారి వద్ద రూ.5,60, 500 (1 కేజీ 50,000) విలువ గల 11 కిలోల 210 గ్రాముల నిషేధింపబడిన ఎండు గంజాయిని ఒక సంచిలో పట్టుకొని ఉండగా, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వీరు సంపాదించే డబ్బులు జల్సాలకు సరిపోకపోవడంతో గత కొద్ది రోజులుగా అక్రమంగా ఒరిస్సా రాష్ట్రంలోని కొండ ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద తక్కువ ధరకు తెచ్చి భూపాలపల్లి, గణపురం మండల పరిసర ప్రాంతాల్లో అమ్ముతున్నారని తెలిపారు. గంజాయి పట్టుకోవడంలో ఉత్తమ విధులు నిర్వహించిన చిట్యాల సిఐ మల్లేశ్, సిసిఎస్ సిఐ వెంకటేశ్వర్లు, గణపురం ఎస్ఐ రేఖ అశోక్, సిసిఎస్ ఎస్ఐ భాస్కర్ రావు, సిబ్బంది పీసీలు జే.శ్రీనివాస్, ఏ.అశోక్, పి.క్రాంతి, పి.నేతాజీ లను భూపాలపల్లి డిఎస్పి, సంపత్ రావు ప్రత్యేకంగా అభినందించారు.

# రాజీవ్ యువ వికాసం స్కీమ్ కు విశేష స్పందన

### ఈ నెల 14 తో ముగిసిన దరఖాస్తుల స్వీకరణ

### మండలంలో ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్నవారు 2711

### దరఖాస్తు చేసుకోవడానికి తేదీ పొడిగించలేదు



గీసుగొండ ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకానికి అనూహ్య స్పందన వస్తోంది.గీసుగొండ మండలంలో ఈ స్కీమ్కు భారీగా దరఖాస్తులు అందాయి.దరఖాస్తు ప్రక్రియ గడువు ఈనెల 14 వ తేదీతో ముగిసింది.అయితే,మరో వారం రోజులు దరఖాస్తుకు అవకాశం ఇవ్వాలని యువత కోరుతోంది.మీసేవ సెంటర్ల వద్ద సర్వర్ డౌన్ కావడంతో దరఖాస్తుదారులు ఇబ్బందులు పడ్డారు.దీనికి తోడు వరుసగా వచ్చిన సెలవులతో చాలా వరకు సమస్యలు వచ్చినట్లు దరఖాస్తుదారులు తెలిపారు.దీని అర్హతకు అవసరమైన సర్టిఫికెట్లు జారీలోనూ కార్యాలయల నుంచి సరైన వేళ అందకపోవంతో పథకానికి దరఖాస్తు చేసుకునే యువతకు ఇబ్బందులు తలెత్తాయి.ఈ స్కీమ్ కు చివరి తేదీ ఈ నెల 24 వరకు దరఖాస్తు పొడిగించినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది.కాగా గడువు పొడగింపుపై సర్కారు నుంచి ఎలాంటి ఉత్తర్వులు వెలువడక పోవడంతో యువతలో ఆందోళన నెలకొంది.ఎలాగైనా గడవు పెంచాలని యువత కోరుతోంది.ఒకవేళ గడువు పొడిగిస్తే రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు మరింతగా పెరిగే అవకాశం ఉంది.కాగా దరఖాస్తు చేసుకోవడానికి తేదీ పొడగించలేదని అధికారులు స్పష్టం చేశారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్) ,ఏప్రిల్16,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో పీఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధరరావు, వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ దూదిపాల నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నెముక అని రైతు కష్టపడి ధాన్యాన్ని పండించకపోతే దేశానికి అన్నం దొరకదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మధ్య దళారి వ్యవస్థ లేకుండా చేసి రైతులకు మేలు చేయాలనే సంకల్పంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. కాబట్టి రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వంరైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ సన్నాలకు 500 లు బోనస్ ఇస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.తాలు లేకుండా 17 శాతం లోపు ధాన్యం తేమ కలిగి ఉండే విధంగా చూసుకోవాలని రైతులకు తెలియజేసారు.రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజుగౌడ్, మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ధార రాజు, గుట్ట డైరెక్టర్ రత్నాకర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ పేరాల సుధాకర్, చిల్పూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇసురం రాజు,ఏవో నజీరుద్దీన్,ఏఈవో వినయ్,సీఈవో మస్తప్ అలీ, సిబ్బంది మతీన్ అలీ,రాజు,రాంప్రసాద్, కార్తీక్, రైతులు పాల్గొన్నారు.



# తల్లిపాలు పిల్లలకు శ్రేష్టమైనవి

## మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్16,మేజర్ న్యూస్(సూర్య): తల్లిపాలు పిల్లలకు శ్రేష్టమైనవని మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య అన్నారు. పోషణ పక్షం లో బాగంగా సీడీపీవో ఫ్లోరెన్స్ ఆదేశాల మేరకు బుధవారం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గల 9 వ అంగన్వాడీ కేంద్రంలో టీచర్ కె. సునీత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో మండల విద్యా శాఖ అధికారి కొమురయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పిల్లలు బరువు పెరిగేలా తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. పిల్లల ఎదుగుదలకు బాలామృతంతోపాటు పిల్లలకు పౌష్టికాహారం అందిం







చాలని తెలిపారు.అదేవిధంగా విశ్వనాథపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం లో టీచర్ ఎ. స్వప్న ఏర్పాటు చేసిన కార్యక్రమంలోసూపర్వైజర్ సుజాత పాల్గొనిఅతి తీవ్ర లోప పోషణ కలిగిన పిల్లలను పునరావాస కేంద్రాలకు ముందస్తు రెఫర్ చేయడం ప్రాముఖ్యతపై వివరించారు.అదేవిధంగా టీచర్లు హోమ్ విజిట్ చేసి పిల్లలు బరువు పెరిగేలా తల్లులకు అవగహన కల్పించారు. ఏ ప్రదేశంలో ఎటువంటి సేవలు ఉన్నాయి అనే విషయాన్ని తెలుసుకోడానికి నూతనంగా ఆప్ ను రూపొందించడం జరిగిందని ప్రతి ఒక్కరు ఈ ఆప్ ను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదామోహన్, సూపర్వైజర్ సంధ్యారాణి,ఏఎన్ ఎం ప్రేమలత, ఎమ్మార్సీ సిబ్బంది గిరి,ప్రవీణ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి

తొర్రురు ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని చెర్లపాలెం గ్రామంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారి సహకారంతో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరై ప్లాంట్ను ప్రారంభించి, విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు అందించడం జరిగింది. అనంతరం పాఠశాలలో ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.బుధవారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ మహిళల విద్యా హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సావిత్రి బాయి అని భావితరాలకు ఆదర్శం అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని, తాగునీటి లోపం లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పరిశుభ్రమైన నీటి వినియోగం వల్ల విద్యార్థులు ఆరోగ్యాన్ని పెంపొందించే వాళ్ళమవుతామన్నారు. పాఠశాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఈ విధమైన సహకారం అందిస్తున్న కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో విస్తరింప చేయాలని ఆమె కోరారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి మంచి నీరు, శుభ్రమైన వాతావరణం చాలా ముఖ్యమని తెలిపారు.ఈ ప్లాంట్ ద్వారా విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ కు దోహదపడుతుందన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మనందరం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకోవడం మనందరికీ ఎంతో గర్వకారణం అన్నారు. ఆమె చూపిన



మార్గం యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య, కమ్యూనిటీ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బాకీ శ్రీనివాస్ టెక్నీషియన్ నాగరాజు నాగిరెడ్డి యాకూబ్ రెడ్డి, గంజి విజయ్ పాల్ రెడ్డి హనుమండ్ల దేవేందర్ రెడ్డి నరేందర్ రెడ్డి గంజి ప్రసాద్ రెడ్డి విద్యా కమిటీ చైర్మన్ బీరెల్లి లావణ్య పులిగుజ్జ రామచంద్రు గంజి దేవేందర్ రెడ్డి ఉపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి, జయపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ తొర్రూర్ పట్టణ అధ్యక్షులు సోమరాజ శేఖర్ కృష్ణ , ఛీదీరాల రవి,యాకుబ్ అలీ వెంకట కరుణాకర్ స్వర్ణలత కవిత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







## భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



వరంగల్, ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామాల్లో భూభారతి చట్టం ప్రణాళిక బద్ధంగా గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో చేపట్టాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.బుధవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ,వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ సంధ్యా రాణి గలతో కలిసి నియోజకవర్గాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాల పురోగతిపై చర్చించారు.ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గాల్లోని గ్రామాల్లో భూభారతి చట్టం ప్రణాళిక బద్ధంగా ప్రజల్లో గ్రామ సభల ద్వారా అవగాహన కల్పించే షెడ్యూల్ పై,ఇందిరమ్మ ఇళ్ల అర్హుల ఎంపిక,నేషనల్ గ్రీన్ హైవే ఏర్పాటులో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లింపు, ఎయిర్ పోర్ట్ భూ సేకరణ పురోగతి,తదితర అంశాలపై కులంకశంగా చర్చించారు.ఈ సమావేశంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శంకర్, జిల్లా రోడ్ల భవనాల అధికారి రమేష్, ఎఫ్ ఆర్ ఓ సందీప్, తహాసిల్దార్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జల్సాల కోసం బైక్ చోరీలు

హసన్పర్తి ,ఏప్రిల్ 16 ,మేజర్ న్యూస్ సూర్య: రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ చేసి ఉన్న దిచక్ర వాహనాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న నిందితుడుని హసన్పర్తి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుండి సుమారు 10లక్షల విలువ గల 18 ద్విచక్ర వాహనాలతో పాటు ఒక సెల్ ఫోన్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టుకు సంబంధించి కాజీపేట ఏసిపి తిరుమల్ వివరాలను వెల్లడిస్తూ బుధవారం హసన్పర్తి పోలీసులు హసన్పర్తి మండల కేంద్రంలో వాహన తనీఖీలు నిర్వహిస్తున్న సమయంలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి పోలీసుల నిర్వహిస్తున్న తనీఖీలను గమనించి అక్కడి నుండి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు సదరు వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో పాటు అతని వద్ద ద్విచక్ర వాహనానికి సంబంధించి ఎలాంటి అధారాలు లేకపోవడం పోలీసులు నిందితుడుని విచారించగా. జనగామ జిల్లా, చిలుపూర్ మండలం, ఫతేపూర్ గ్రామమని తెలిపాడు. ప్రస్తుతం హనుమకొండ, గోపాల్పుర్లో నివాసం ఉంటున్న గుగులోత్ చందు లాల్ గత కొద్ది రోజులుగా తనకు డ్రైవింగ్ లైసెన్స్ లేనందున స్నేహితుడి లాగిన్ ఐడీతో జోమాటో,స్విగ్గీ,ర్యాపిడో సంస్థల్లో పనిచేస్తున్నాడు. వీటీ ద్వారా వచ్చే అదాయం తన జల్సాలకు సరిపోక పోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందుకోసం రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను చోరీ చేసి వాటిని విక్రయిస్తే వచ్చే డబ్బు జల్సాలు చేయాలకున్నాడు నిందితుడు. ఇందులో నిందితుడు తాను అనుకున్న ప్రకారం హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 7, హసనపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో 3, కెయూసి పరిధిలో ఒక ద్విచక్ర వాహనాన్ని చోరీ చేయడంతో పాటు నిందితుడు రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఉప్పల్ పరిధిలో4, భువనగిరిలో2, హైదరాబాద్లో 1చోప్పున మొత్తం 18 ద్విచక్ర వాహనాలను చోరీ చేశాడని తెలిపారు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు నిందితుడి ఇంటి వద్ద చోరీ అయిన ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లుగా ఏసిపి వెల్లడించారు.నిందితుడిని పట్టుకొని చోరీకి గురైన వాహనాలను తిరిగి స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమ్, ఏసిపి తిరుమల్, హసన్పర్తి ఇన్స్పెక్టర్ చేరాలు, ఎస్.ఐలు దేవేందర్,రవి, సిద్దయ్యలు, ఏఏఓ సల్మాన్ పాషా, హెడ్ కానిస్టేబుల్ వివేకనంద, కానిస్టేబుళ్ళు క్రాంతికుమార్, తిరుపతయ్య, భరత్కుమార్, దేవేందర్, మహేందర్, రమేష్,పూర్ణచారీ, రాజ్కుమార్, సోమన్న,ధనుంజయ,నాగరాజు,నవీన్లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ అభినందించారు.

# బస్టాండ్ సమీప స్థలానికి 'అంబేద్కర్' విగ్రహాన్ని మార్చాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

## జాతీయ రహదారి నిర్మాణ పనుల పరిశీలన



భీమదేవరపల్లి, ఏప్రిల్ 16(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు 'అంబేద్కర్' విగ్రహాన్ని బస్టాండ్ సమీపంలోని (కార్నర్) స్థలానికి మార్చాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎల్కతుర్తి నుంచి మెదక్ వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులను మండలంలోని ముల్కనూరులో బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారి పక్కనే ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం, అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించారు. అనంతరం స్థానికులతో కలెక్టర్ మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహాన్ని వీలైనంత త్వరగా సమీప స్థలానికి తరలించి, రహదారి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జాతీయ రహదారుల శాఖ డి ఈ మనోహర్ కు సూచించారు.

### ముల్కనూర్ గ్రంథాలయానికి వసతుల కల్పన

ముల్కనూర్ లోని ప్రజా గ్రంథాలయంలో వసతుల కల్పనకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రంథాలయాన్ని కలెక్టర్ సందర్శించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలోని రీడింగ్ రూమ్, కంప్యూటర్ రూమ్, పై అంతస్తులను కలెక్టర్ పరిశీలించారు.



గ్రంథాలయానికి సోలార్ పవర్ సౌకర్యంతో పాటు అదనంగా కంప్యూటర్లను అందిస్తామన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విధంగా గ్రంథాలయంలో ఏర్పాట్లు ఉండాలని సూచించారు. అనంతరం గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు.

### ఇందిరమ్మ మోడల్ హౌస్ పరిశీలన

మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయం సమీపంలో నిర్మితమవుతున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పైలెట్ గ్రామమైన భీమదేవరపల్లి లో నిర్మించబడుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులు నిర్లక్ష్యం చేయకుండా పనులు ప్రారంభించాలన్నారు. దశలవారీగా అర్హులందరికీ ఇండ్లు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ఆర్డీఓ రాథోడ్ రమేష్, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, సీఐ పులి రమేష్, ఎస్ఐ లు సాయిబాబు, దివ్య, ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.



# ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకే ప్రభుత్వం కృషి

### ధరణి పోర్టల్ కు భూభారతి పోర్టల్ కు చాలా తేడా

### నూతన చట్టంలో మరో 14 అంశాలను చేర్చిన ప్రభుత్వం

### పూర్తి వివరాలను సేకరించిన అనంతరమే రిజిస్ట్రేషన్లు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 16 (మేజర్ న్యూస్): పాలనలో పారదర్శకమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం అధికార యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన భూ భారతి పోర్టల్ కు గతంలోని ధరణి పోర్టల్ కు చాలా తేడా ఉందని, భూముల విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతో ప్రభుత్వం మరో 14 అంశాలను పొందుపరిచిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టం, దాని పద్ధతులు అనే రెండు అంశాలను ప్రభుత్వం ఆధారంగా తీసుకొని భూమాతను ఏర్పాటు చేయడం జరిగిందని, భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి అవకాశం కల్పించిందని వివరించారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ)ను ఏర్పాటు చేసి భూమి విలువ 5 లక్షల లోపు ఉన్నపక్షంలో ఆర్డీవో స్థాయి, 5 లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించారని తెలిపారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆరోజు నుండి సంవత్సరకాలం లోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందని, కలెక్టర్ స్థాయిలో సమస్య పరిష్కారం కాని పక్షంలో సీసీఎల్ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ, దేవాదాయ, వక్త్ బోర్డు భూములను ఎవరైనా ఆక్రమించి పట్టాలు చేసుకున్న పక్షంలో కేసులను నమోదు చేయడం జరుగుతుందని, గుడ్డిగా రిజిస్ట్రేషన్ చేసే అవకాశాలు ఏ మాత్రం ఉండవని అన్నారు. ప్రస్తుతం మండల తహసీల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముగిస్తారని తెలిపారు. జిల్లాలో వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఆ మండలంలోని అన్ని గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని, మే ఒకటి నుండి 31 వరకు పరిశీలన చేసిన అనంతరం జూన్ 2వ తేదీన పట్టాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా లోని మిగతా మండల కేంద్రాల్లో అవగహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక గ్రామ పరిధిలోని భూముల వివరాలు పూర్తిగా తహసిల్దార్, ఆర్డీఓ, కలెక్టరేట్, ఖజానా కార్యాలయంలో పొందుపరచడం జరుగుతుందని, జమాబంధు తరహాలో భూభారతిపోర్టల్ కొనసాగుతుందని అన్నారు. అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు.




# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 16 మేజర్ న్యూస్: ఇండ్లు లేని నిరుపేదలకు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు విచారణ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని జిల్లా రాహుల్ శర్మ తెలిపారు. బుధ వారం ఐడిఓసి కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల విచారణ ప్రక్రియపై గృహ నిర్మాణ శాఖ, డిఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇవ్వనున్న ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇండ్లు కేటా యింపులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిరుపేదల లబ్ధిదారు లను ఎంపిక చేయాలని సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని 145 గ్రామ పంచాయతీల పరిధిలో 33089 దరఖాస్తులు, మంథని నియోజకవర్గ పరిధిలోని 84 గ్రామ పంచాయతీల పరిధిలో 18634 మొత్తం 51723 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ కమిటీలకు లబ్ధిదారుల ఎంపికలో పాటించాల్సిన మార్గదర్శకలపై ప్రభుత్వ ఉత్తర్వులు పాటించాలని సూచించారు. ఈ నెల 21వ తేదీ వరకు ప్రాథమిక విచారణ పూర్తి చేయాలని అట్టి జాభితాను తిరిగి గెజిటెడ్ అధికారి ద్వారా సూపర్ చెక్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, గృహనిర్మాణ శాఖ పిడి లోకిలాల్, భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ను ధరించాలి

## ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపిఎస్

వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 16 సూర్యా మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపిఎస్.అధ్యవర్యంలో ద్విచక్ర వాహనంలో హెల్మెట్లు ధరించి పోలీసులు అవగాహన ర్యాలీ చేశారు. ఈసం



దర్భంగా ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపిఎస్. మాట్లాడుతూ హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు సురక్షితమని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపిఎస్. పిలుపునిచ్చారు. పోలీసులు హెల్మెట్ ప్రాధాన్యత వివరిస్తూ ఈ సందర్భం గా ద్విచక్ర వాహనదారులకు వార్త దినపత్రిక 29వ వార్షికోత్సవం సందర్భంగా హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే పోలీస్ శాఖ తరపున కూడా హెల్మెట్లను వాహనదారులకు పంపిణీ చేశారు. వాహనదారులు వెంకటాపురం గెస్ట్ హౌస్ నుండి శివాలయం, ఎంపీడీవో ఆఫీస్ మీదుగా గెస్ట్ హౌస్ వరకు భారీ ఏఎస్పీ ఉపాధ్యాయ హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతుండటం మనం చూస్తున్నామన్నారు. ఈ ఘటనల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని, దీంతోపాటు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. వెంకటాపురం సిఐ బండార్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని,





మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. వెంకటాపురం ఎస్సై తిరుపతిరావు మాట్లాడుతూ హెల్మెట్ ధరించని వారిపై కఠినంగా ఎం ఎం వి యాక్ట్ ప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత, మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలోవెంకటాపురం వార్త దినపత్రిక ములుగు జిల్లా మండల రిపోర్టర్లు, వార్త బ్యూరో, వార్త ములుగు జిల్లా క్రైమ్ రిపోర్టర్ లు సమావేశంలో పాల్గోన్నారు. ద్విచక్ర వాహనదారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వదువరులకు కాంగ్రెస్ నాయకుల ఆశీర్వాదం



మల్హార్, ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని రుద్రారం గ్రామంలో బుధవారం జరిగిన వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితెల రాజయ్య, మాజీ సర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ పెద్దతూండ్ల గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకటస్వామి యాదవ్, అడ్వాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అజ్మీర రాజు నాయక్, అడువాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమానికి అందరూ హాజరు కావాలి

### తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి

గణపురం రూరల్ ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై గురువారం నిర్వహించే అవగాహన సదస్సుకు పెద్ద సంఖ్యలో రైతులు ప్రజలు హాజరుకావాలని గణపురం తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి అన్నారు జిల్లా కలెక్టర్, రాహుల్ శర్మ ఆదేశాలతో ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని రైతువేధిక భవనంలో రైతులకు చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరు కానున్నట్లు తాసిల్దార్ తెలిపారు.

# మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు

ప్రజలు అన్ని గమనిస్తున్నారు

మా పార్టీ గద్దెలను కూల్చి వేస్తే, సహించేది లేదు

కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారు


బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు

బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 16 మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని మా పార్టీ గద్దెలను కూల్చి వేస్తే, సహించేది లేదని కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారని బెదిరింపులకు భయపడే





ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు.ఈ నెల 27న జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్ని విజయవంతం చేయాలని భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు జంగేడు, 11 వ వార్డు వేశాలపల్లి,భాస్కర్ గడ్డ, పెద్దకుంటపల్లి తండా ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్బావ దినోత్సవం సందర్భంగా ప్రతి వార్డులో గులాబీ జెండా ఎగురవేసి ప్రతి ఒక్కరూ సభ స్థలికి చేరుకొని మన పార్టీ అధినాయకుడు చెప్పే సందేశాన్ని విని ప్రజలందరికీ అర్థం అయ్యేలా ప్రచారం నిర్వహించాలని, ఈ సభ దేశ రాజకీయాలను శాసిస్తుందని తెలిపారు.



# జనపనార వస్తువులతో కాలుష్య నివారణ

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

ఏటూరునాగారం. ఏప్రిల్ 16మేజర్ న్యూస్ సూర్య: పెరుగుతున్న కలుస్యాన్ని నివారించడానికి జనప నారా వస్తువులతయారీ ఎంతో ఉపయోగకరమణి బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. ఏటురూనాగారం మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూలర్ సెల్ ఎంప్పైర్మెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సహకారంతో సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశం కల్పించడం ఎంతో సంతోషకరమని వారికి కృతజ్ఞతలు తెలుపుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలని వారు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రైనర్ తవుడు నాయుడు సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, కాకులమర్రి ప్రదీప్ రావు , తాడూరి రఘు, వావిలాల ముత్తయ్య, ట్రైనింగ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.










# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా



**నిరంతరం అందుబాటులో ఉంటా**

**స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి**

**27 న ఛలో వరంగల్ సభను విజయవంతం చేయాలి**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

గణపురం రూరల్ ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ సూర్య: పార్టీని నమ్ముకొని పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుతానని నిరంతనం అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని వివిధ గ్రామాల్లో అనంతరం లక్ష్మారెడ్డి పల్లి లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ లో జరిగే బహిరంగ సభకు మండలం నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్: నూకల ఐలయ్య**

**మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్**



జఫర్ గడ్, ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ సూర్య: రైతులు దళారులన వ్యాపారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు వద్ద ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర లభిస్తుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య అన్నారు. తిమ్మంపేట గ్రామంలో బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమం కొరకు దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో పాటు సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ అందిస్తున్నారని ఆయన తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శంకరయ్య, ఏపీఎం కటకం రవీందర్, సివిల్ సప్లై డిటి శ్రీనివాస్, సీసీ సోమయ్య, తాజా మాజీ సర్పంచ్ మంద మల్లయ్య, మండల నాయకులు ఇల్లందుల శ్రీనివాస్, వివో అధ్యక్షురాలు రజిత, ఐకెప మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కారుల ప్లీనరిని జయప్రదం చేయండి

**జిల్లా ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య**

వెంకటాపూర్(రామప్ప) ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ సూర్య:ఈ నెల 21న హైదరాబాద్ లో జరుగు తెలంగాణ ఉద్యమ కారులు పోరం ఆధ్వర్యంలో జరుగబోయే ప్లీనరిని ములుగు జిల్లా ఉద్యమ కారులు జయప్రదం చేయాలని ఉద్యమ కారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ముఖ్యమంత్రిని కోరుతూ హైదరాబాద్ లో ప్లీనరీని నిర్వహించచడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సరం న్నర గడుస్తున్నా ఇంతవరకు



ప్రభుత్వ ఉద్యమకారులను పట్టించు కోవడం లేదని అన్నారు. తెలంగాణ ఏర్పడిన దినం వచ్చే జూన్ 2 లోపు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనిఅన్నారు. కాంగ్రెస్ సర్కారు ప్రభుత్వ ఉద్యమకారుల విషయంలో జాప్యం చేయకుండా త్వరగా స్పందించాలని లేకుంటే మరో తెలంగాణ పోరాటానికి ఉద్యమకారులు సిద్ధం కావలసి వస్తుందని ఈ సందర్భంగా వారన్నారు.

## నేడు చెల్పూర్ పీడర్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

గణపురం, రూరల్ ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్ పీడర్ లో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ట్రాన్స్ కో ఏఈ వెంకటరమణ తెలిపారు.11కేవీ చెల్పూర్ టౌన్ ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తులు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా మధ్యాహ్నం 12 గంటల నుండి 2:30 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఫిడర్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని ఏఈ వెంకటరమణ విజ్ఞప్తి చేశారు.

# అత్యంత వైభవంగా అయ్యప్పస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమం

**సహస్ర కలిశాభి పూజలు,అన్న సంతర్పణ, పూజల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు,సహకార దాతలు**

**ఎట్టకేలకు కొలువు దీరిన అయ్యప్ప,దేవాది దేవతలు,పడిపూజా కార్యక్రమం**

**దర్శనానికి పోటెత్తిన వివిధ మండలాలకు చెందిన భక్తులు,గ్రామస్తులు**

**సంప్రదాయ బద్దంగా ఆడపడుచులకు, చీరెలు పెట్టుకున్న కుటుంబ సభ్యులు**



ఏటూరునాగారం, ఏప్రిల్ 16. మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం గ్రామంలోని హరిహర సుత అయ్యప్పస్వామి దేవాలయం లో బుధవారం అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్టా,ధ్వజస్తంభం ప్రతిష్టా కార్యక్రమం అర్చకులు శేషు, కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు.ఉదయం నుండి ప్రత్యేక



పూజా కార్యక్రమాలు, వివిధ దేవతల విగ్రహాలు ప్రాణ ప్రతిష్ట చేశారు. అనంతరం గోపురం పై కలిశాలతో వేద మంత్రోచ్చారణ మధ్య స్వాముల తో,దాతల తో ,అయ్యప్పస్వామి పంచలోహ విగ్రహం పై అభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం విచ్చేసిన వివిధ మండలాల భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు,కుటుంబ సమేతంగా విచ్చేసిన దంపతులకు దర్శనం కల్పించారు.గ్రామంలోని కుటుంబ సభ్యులు ఆడ పడుచులను పిలిపించుకొని



సంప్రదాయం ప్రకారం చీరేలను పెట్టుకున్నారు. అంతే కాకుండా బుధవారం రాత్రి పడిపూజా కార్యక్రమం నిర్వహించి పద్దెనిమిది మెట్లు గుండా ఇరుముడితో స్వాములను ఎక్కించి,దర్శనం కల్పించారు. ఆల్పాహారం ఏర్పాటు చేశారు.ఇట్టి కార్యక్రమంలో స్థానిక సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజోద్దీన్ ,మంగపేట ఎస్సై సూరి ,తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి,జడ్పి చైర్ పర్సన్ నాగజ్యోతి, మంత్రి సీతక్క తనయుడు కుంజ సూర్య, బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, గ్రంధాలయం సంస్థ చైర్మన్ బాణోత్ రవిచందర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు,గ్రామంలోని వివిధ ఆలయాల చైర్మన్ లు పెండ్యాల ప్రభాకర్,అలవాల శ్రీనివాస్, మడుగూరి ప్రసాద్ అయ్యప్ప స్వాములు, అంజన్న స్వాములు తదితరులు గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## రజితోత్సవ సభను విజయవంతం చేయండి



జఫర్ గడ్, ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయాలని జఫర్గడ్ మండల అబ్జర్వర్ మారపాక రవి, మండల ఇన్చార్జి పసునూరి మహేందర్ రెడ్డి లు అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మంపేట, తమ్మడపల్లి(ఐ) , ఉప్పుగల్, కొనాయ చలం, గర్మిళ్లపల్లి గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఆదేశాలతో మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రజితోత్సవ సభ విజయవంతం కోసం సన్నాహాగా సమావేశాలను నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గులాబి దండు పెద్ద ఎత్తున వరంగల్ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ లు కడారి శంకర్ , మంద రాజయ్య , నాయిని నరేష్ , ఆకారపు యాకయ్య , పులి ధనుంజయ గౌడ్ , గోలి కవిత సమన్వయ కమీటి సభ్యులు, వివిధ గ్రామాలలోని బి.ఆర్.ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



## కొండపర్తి లో ఎన్నిఆర్డి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

# నిత్యావసర సరుకులు పంపిణీ




తాడ్వాయి ఏప్రిల్16మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా కొండపర్తి గ్రామంలో ఎన్సీ ఆర్డీ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ ఆద్వర్యంలో ప్రజలకు ఒక నెలకు సరిపడ నిత్యావసర వస్తువులు,మహిళలకు చీరెలు, పురుషులకు బట్టలు పంపిణీ చేశారు.అనంతరం ఈ ఎన్సీఆర్డి చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలుత తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్,సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్,తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర ,జిల్లా నాయకులు తాండాల శ్రీను,సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ది రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్,యువజన నాయకులు ఎనగంటి నరేష్ , కల్తీ రమేష్ ,కోరం నందు , ఇర్ప పుల్లయ్య ,గ్రామ పెద్దలు , మహిళలు తదితర నాయకులు పాల్గొన్నారు.





## ఊకల్ నాగేంద్ర స్వామి ఆలయంలో శ్రీరామ చందర్ ప్రత్యేక పూజలు

గీసుగొండ ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షుడు శ్రీరామ్ రాంచందర్ మంగళవారం ఊకల్ నాగేంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించారు.టియు డబ్ల్యూ జే వరంగల్ జిల్లా యూనిట్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ప్రతిష్టాత్మకమైన శ్రీ వల్లీదేవసేన సుబ్రమణ్యేశ్వర ఊకల్ నాగేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.చారిత్రాత్మక నాగేంద్ర స్వామి ఆలయ పూజారి డాక్టర్ ఎస్. సుదర్శనాచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించి నాగేంద్ర స్వామి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా శాలువా పులదండలతో సత్కరించి ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర సమన్వయకర్త పిన్నా శివ కుమార్, జిల్లా ఈసి సభ్యుడు రమేష్ (సంగెం)సీనియర్ సభ్యుడు బొడ్ల రవీంద్రనాథ్ తదితరులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పొట్లపల్లి



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్16,మేజర్ న్యూస్( సూర్య):జనగామ జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామానికి చెందిన దార రామక్క అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరిగింది. ఈసందర్భంగా బుధవారం శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావుగ్రామ నాయకుల ద్వారా రామక్క కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు గౌడ్,చిల్పూర్ దేవస్థానం డైరెక్టర్ ఎనగందుల రత్నాకర్ రెడ్డి,అశోక్ పాల్, గ్రామ శాఖ అధ్యక్షుడు దార రాజు, యూత్ కాంగ్రెస్ చిల్పూర్ మండల అధ్యక్షుడు ఇసురం రాజు,ఇసురం యేసు,ఇసురం శ్రీను, జీడి ఆనందం, దార సంజీవ, దారా అశోక్, దారా శీను , గోవింద్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



కాటారం, ఏప్రిల్ 16, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం ధన్వాడ మాజీ ఎంపీటీసీ బోడ మమత నరేష్ కుమారుడు సుహాన్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పుట్ట మధు వెంట జక్కు రాకేష్, జక్కు శ్రావణ్, రామిళ్ళ కిరణ్ , వంశీ , సడవలి తదితరులు పాల్గొన్నారు.

# వడగండ్ల వానతో నేలమట్టమైన పంటలు



## కన్నీరు మున్నీరు అవుతున్న అన్నదాతలు

నడికుడ ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ సూర్య: ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం వడగండ్ల వర్షానికి తడిసి ముద్దయింది. తడిసి ముద్దాయిన వరి ధాన్యాన్ని చూసి అన్నదాతలు కన్నీరు మున్నీర య్యారు. మంగళ వారం రాత్రి కురిసిన అకాల వడగళ్ల వర్షానికి మండల కేంద్రంలో 12 ఎకరాల విస్తీర్ణంలో పండించిన వరి ధాన్యం తడిసి ముద్దయినట్లు మండల వ్యవసాయ అధికారి జై సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. చేతికొచ్చిన పంట చేజారి పోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. కొన్ని చోట్ల వరి పంట మరియు మొక్కజొన్న నేలకొరిగిందని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. నష్టపోయిన రైతు కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





## రైతుల పట్ల పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు ఇన్చార్జి నిర్లక్ష్యం

### ఇన్చార్జిని మార్చాలని రైతుల వేడుకోలు

### పిఎసిఎస్ చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన రైతులు

గోవిందరావుపేట, ఏప్రిల్ 16 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని చల్వాయి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జ్ రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సమయానికి రైతులకు గన్ని బ్యాగులు అందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు బుధవారం విలేకరులతో రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాలుగా ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న వ్యక్తి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడని, బార్ధాన్ బస్తాలు ఇవ్వకుండా తరుగు పేరుతో కోతలు పెడుతూ రైతులకు పూర్తి సమాచారం తెలియనియడం లేదని వారు వాపోయారు. ఇదే విషయంపై పిఏసిఎస్ చైర్మన్ అన్నాల ఎల్లారెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని, రైతు పక్షపాత ప్రభుత్వంలో రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై అధికారులు దృష్టి సారించాలని రైతులు వేడుకున్నారు.



## పిడుగుపాటుతో రెండు దుక్కిటేద్దులు మృతి



భూపాలపల్లి రూరల్ ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ సూర్య:భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో భారీ ఉరుములు మెరుపులతో కూడిన పిడుగు పడింది. దీంతో రెండు మూగజీవాలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన కర్ణం ప్రభాకర్ సంబంధించిన రెండు దుక్కిటేద్దులపై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందాయి .వాటి విలువ సుమారు రూ. 1,50 వేల వరకు ఉంటుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలంటూ ఆర్థిక చేయూతనివ్వాలంటూ బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## నేడు భూభారతి చట్టం పై అవగాహన

### హాజరుకానున్న ఎమ్మెల్యే రేవూరి,జిల్లా కలెక్టర్

గీసుగొండ ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన తెలంగాణ భూ భారతి చట్టం 2025 పై గీసుగొండ రైతు సోదర, సోదరీమణులకు నేడు అవగాహన కల్పించినున్నట్లు తహసిల్దార్ ఎండీ రియాజుద్దీన్ తెలిపారు.ఉదయం 8.30 గంటలకు కొనాయమాకుల రైతు వేదికలో రైతు సదస్సు నిర్వహించ బడుతుందని,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి,వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యాశారద తో పాటు అడిషనల్ కలెక్టర్,జిల్లా వ్యవసాయ అధికారి,ఆర్డీవో హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ అవగాహన సదస్సుకు రైతులు సకాలంలో పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని తహసిల్దార్ రియాజుద్దీన్ కోరారు.

## తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన చిన్నారి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన చిన్నారి తల్లిదండ్రులు గ్రామస్తులు




దేవరుప్పుల ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పిపోయిన చిన్నారిని గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు. ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపిన కథనం ప్రకారం మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మహమ్మద్ యూసఫ్ ఫాషా తన కూతురు మొహరీన్ (04) బుధవారం ఇంటి వద్ద తప్పిపోయినదని పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి అదే రోజు కామారెడ్డిగూడెం గ్రామంలో చుట్టుప్రక్కల వెతకగా పక్క వీధిలో తప్పిపోయిన చిన్నారి ఆడుకుంటూ కనిపించగా గుర్తించి తల్లిదండ్రులకు ఇంటి వద్ద అప్పగించామని ఎస్ఐ తెలిపారు. దీంతో చిన్నారి మొహరీన్ తల్లిదండ్రులు గ్రామస్తులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారిని వెతికిన వారిలో హెడ్ కానిస్టేబుల్ సదయ్య పోలీస్ కానిస్టేబుల్ లు యాకుబ్ అశోక్ యాకేష్ గౌస్ పాషా ఉన్నారు.

## నీళ్ల తండ్లాటలో నీరుకుళ్ళ ప్రజలు

### తాగునీటి కి కటకట

### - పత్తాలేని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పరేషాన్ అవుతున్న ప్రజలు



ఆత్మకూర్ , ఏప్రిల్ , 16, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలంలోని నీరుకుల్లా గ్రామంలో మండుతున్న ఎండలకు దాహార్తిని తీర్చుకునేందుకు మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు వస్తది అనుకున్న ప్రజలకు నీళ్ళు దొరకక నానా ఇబ్బందులకు గురవుతున్నారు. గత కొంత కాలం నుండి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోకపోవడంతో పైపులైన్లు లీకేజీలై ప్రజలకు నీరు అందడం లేదు. గత వారం రోజుల క్రితం నాలుగు రోజుల వరకు మిషన్ భగీరథ నీరు రాలేదు తాగునీటి కోసం ప్రజలు వ్యవసాయ బావుల వద్దకు పరుగులు తీశారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆర్డబ్ల్యూఎస్ అధికారుల తీరుపై మండిపడుతున్నారు. మళ్లీ రెండు రోజుల నుండి మిషన్ భగీరథ నీరు రావడం లేదు తాగునీటికి ఇబ్బంది పడుతున్నా కూడా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఎక్కడుంటారో తెలియక ప్రజలు మధనపడుతున్నారు. జిల్లా కలెక్టర్ అయిన చొరవచూపి ఆర్డబ్ల్యూఎస్ అధికారులపై చర్యలు తీసుకొని నిరంతరం తాగునీరు సరఫరా అయ్యే విధంగా చూడాలని నీరుకుళ్ళ గ్రామస్తులు కోరుతున్నారు. ప్రత్యేక అధికారులు పట్టించుకోకపోవడం మరియు ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తాగునీరు అందించకుంటే ఆందోళన చేస్తామని నీరుకుళ్ళ గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

# బీఆర్ తండా అంగన్వాడీ 02లో పోషణ అభియాన్ కార్యక్రమం



### ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీలోనే చిన్నారులకు విద్యాబోధన

### - గ్రామ పంచాయతీ కార్యదర్శి బండ మధు

దేవరుప్పుల ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య):అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమందేవరుప్పుల మండలంలోని లక్ష్మణ్ తండా గ్రామపంచాయతీ బిఆర్ తండా పరిధిలోని 02 అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ్ అభియాన్ 2025 కార్యక్రమం అంగన్వాడి టీచర్ బానోతు కల్పన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పోషణ్ అభియాన్ లో భాగంగా ఏప్రిల్ 8 నుండి 22 వరకు నిర్వహించబడుతున్న కార్యక్రమాలలో అధికారులను ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అంగన్వాడి సెంటర్లలో పరిశుభ్రత నాణ్యత ప్రీస్కూల్ మోడల్ పెరుగుదల పర్యవేక్షణ శామ్/మామ్ కార్యక్రమాలు ఆరోగ్యలక్ష్మి భోజనం అన్ని విషయాలపైన అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పిల్లలకు అక్షరాభ్యాసంతో పాటు పోషణ ప్రతిజ్ఞ ప్రీస్కూల్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అన్ని విధాల పోషకాహారాల గురించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలు సరైన పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని నూతన విద్యా విధానంలో భాగంగా ప్రీస్కూల్ ఆటపాటలతో అవకాశాలను కల్పిస్తూ నేర్చుకునే విధంగా ప్రీస్కూల్ కిట్ మెటీరియల్ ను అందించామని అన్నారు. ప్రీస్కూల్ విద్యను ఏ విధంగా పిల్లలకు నేర్పించాలో అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ పంచాయతీ కార్యదర్శి బండ మధు పాల్గొని మాట్లాడుతూ రెండు సంవత్సరాల ఆరు నెలలు నిండిన ప్రతి పిల్లలని అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడిలోనే పిల్లలకు విద్యాబోధన జరుగుతుందని ఆటపాటలతో పిల్లల మెదడుకు భారం లేకుండా సులువుగా విద్యను అభ్యసించడం ద్వారా పిల్లలు మానసిక వికాసానికి బాగుంటుందని కాలానికి అనుగుణంగా దొరికే పండ్లు తీసుకోవాలని అయోడిన్ ఉప్పుని వాడాలని వేసవి కాలం దృశ్య సరైన మోతాదులో నీటిని త్రాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా తల్లులు గర్భిణీలు చిన్నారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న పాలకుర్తిలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా..!

పాలకుర్తి ఏప్రిల్ 16మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగాల ఉపాధి కల్పనకు ఈ నెల 21 సోమవారం రోజున పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో ఉదయం 9 గంటల నుండి ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ నిర్వాహకులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఈ జాబ్ మేళాకు సంబంధించినటువంటి వాల్ పోస్టర్ ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు పాలకుర్తికి మండల కేంద్రానికి 100 పైగా కంపెనీలు రానుండగా, 5 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు, కనీస వేతనం రూ 15000 వేలు ఉంటుందన్నారు. ఈ జాబ్ మీద లో పాల్గొనే వాళ్ళ పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఫార్మసీ, డిప్లమో అర్హత గల 18 సంవత్సరాలు పైబడిన యువతి, యువకులు అర్హులన్నారు.మరిన్ని వివరాలకు 8978710201 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు.జాబ్



మేళాలో పాల్గొనే యువతి, యువకులు పోస్టర్ పైనున్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.నిరుద్యోగ యువతీ, యువకులు పెద్ద ఎత్తున జాబ్ మేళాలో పాల్గోనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులతో కూడిన అకాల వర్షానికి వరి పంట నేలమట్టం



ఆత్మకూరు , ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షానికి ఓ రైతుకు చెందిన రెండేకరాల వరి పంట నేలమట్టం అయింది నీరుకుళ్ళ గ్రామానికి చెందిన యువరైతు వంగేటి ప్రభాకర్ కు చెందిన వరి పంట నేలమట్టం అయిందని ,వరి పంట నేలమట్టం అవడంతో ఎంతో కష్టపడి పెట్టుబడి పెట్టి పంట చేతికి వస్తుందని ఆశించిన వరి రైతుకు నిరాశే మిగిలింది మంగళవారం సాయంత్రం గాలి వానతో భారీ వర్షం వల్ల పూర్తిగా పంట నష్టమైందని ఆ నష్టం విలువ రెండు లక్షల వరకు ఉంటుందని రైతు ఎంతో బాధతో తెలిపారు అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని మండలానికి చెందిన రైతులు పలువురు కోరుతున్నారు మండలంలోని వివిధ గ్రామాల్లో వరి పంటతో పాటు మొక్కజొన్న పంట కూడా నేలమట్టమయ్యింది అని పలువురు రైతులు తెలుపుతున్నారు నష్టపోయిన రైతులందరికీ వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లోకి వచ్చి ఫీల్డ్ సర్వే చేసి నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం దృష్టికి తెచ్చి వారి అందరికీ నష్టపరిహారం ఇచ్చే విధంగా ప్రణాళికలు తయారుచేసి నష్టపోయిన రైతులందరిని ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## పాఠశాలల్లోని సౌకర్యాలు, యు డైస్ లో తెలిపిన వివరాలపై సర్వే... సర్వేను పరిశీలించిన స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య..





కేసముద్రం, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15 నుండి 21 వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని సౌకర్యాలు, యు డైస్ (డిఐఎస్ఈ) లో తెలిపిన వివరాలపై థర్డ్ పార్టీతో నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా బుధవారం థర్డ్ పార్టీ మండలంలోని తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్,యుపీఎస్ రంగాపురం, యుపీఎస్ అన్నారం,ధర్మారం తండ, తాళ్లపూసపల్లి,పెద్దమోరి తండ, సర్వాపురం ప్రాథమిక పాఠశాలల్లో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య ధర్మారం తండ ప్రాథమిక పాఠశాలను సందర్శించి సర్వే తో పాటు పాఠశాలలోని వివిధ రికార్డులను,వార్షిక పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.థర్డ్ పార్టీకి చెందిన ఛాత్రోపాధ్యాయుడు రాజ్ కుమార్ ఆయా పాఠశాలల్లోని కనీస సౌకర్యాలతో పాటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు యుడైస్ లో తెలిపిన వివరాల ప్రకారం పాఠశాలల్లో సౌకర్యాలు, విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలు ఉన్నాయా..? వ్యత్యాసం ఉందా..? అని పరిశీలించి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ.. పాఠశాలల్లో నెలకొన్న సదుపాయాలపై రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం బీఈడీ,డీఈడీ చదువుతున్న విద్యార్థులతో పాఠశాలల్లో సర్వేను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ నేరెళ్ల పద్మ,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్, బత్తుల శ్రీధర్, నాగనబోయిన వెంకటేశ్వర్లు,ప్రమీల,గట్టు కోటేశ్వర్, ఎదునూరి అశోక్, లక్ష్మణమూర్తి, విజయ్ కుమార్ తో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంత్యక్రియలకు ఆర్థిక చేయూత..



కేసముద్రం,ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం స్టేషన్ కు చెందిన సామల వీరభద్రం అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందగా ఆయన అంత్యక్రియలకు మామిడి అశోక్ అధ్యక్షతన కొనసాగుతున్న కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ బోగోజు నాగేశ్వరాచారి మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబం కావడంతో ఆయన అంత్యక్రియల కోసం తమ క్లబ్ నుంచి సహాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ జడ్పీ యర్నం శ్రీరాములు,పాస్ట్ ప్రెసిడెంట్ బోగోజు నాగేశ్వరాచారి, క్లబ్ సభ్యులు చింతా కరుణాకర్, పరాంకుశం శ్రీహరి,రాపాక కుమారస్వామి,రుద్ర శ్రీకాంత్, చెలమల్ల కిరణ్, కంచు సురేందర్, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు సామల నర్సయ్య, చిట్యాల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి బియ్యం, ఆర్థిక సహాయం అందజేత

పాలకుర్తి ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో మండల కేంద్రంలోని టెంపుల్ కాలనీ కి చెందిన కత్తుల మమత ఈ నెల 06 వ తేదీన అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య మంగళవారం మమత కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం,(500) ఐదు వందల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతురాలి భర్త అశోక్, అత్త మామలు యాకమ్మ జంపయ్య, కుటుంబ సభ్యులు లింగమ్మ. కాంగ్రెస్ పార్టీ నాయకులు (రిటైర్డ్)డాక్టర్ గద్దల



# ధాన్యం కొనుగోలు సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





పాలకుర్తి ఏప్రిల్ 16మేజర్ న్యూస్ (సూర్య)రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అన్నదాతలకు తగిన మద్దతు ధరను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలోని పాలకుర్తి సొసైటీ నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పాలకుర్తి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు తమ పంటను నేరుగా విక్రయించుకునే అవకాశం కలిగించబడింది. మధ్యవర్తులు లేకుండా, పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ సాగుతుంది. దీని వల్ల రైతులకు సమయానుకూలంగా చెల్లింపులు జరుగుతాయి. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయించేందుకు అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి.ప్రతి రైతుకుతగిన మద్దతు ధర అందేలా జాగ్రత్తలు తీసుకుంటాం. కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించాం. గ్రామీణ ప్రాంతాల్లో ఈ విధమైన కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటవడం సంతోషకరం. ఇది రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకుంటున్నదాని నిదర్శనమని అన్నారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రైతుల కష్టం వెలకట్టలేనిది. ప్రభుత్వ సహకారంతో వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాం. ఈ కేంద్రం రైతుల సమగ్రాభివృద్ధికి తోడ్పడుతుంది. ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో చేపడతమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ఈ కేంద్రం ఏర్పాటు పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, తమ ధాన్యం సురక్షితంగా, తక్కువ ఖర్చుతో విక్రయించగలిగే అవకాశం కలుగుతుండటంపై హర్షం వ్యక్తం చేశారు.పలువురు రైతులు, సంఘ ప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమానికి హాజరై, స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి చాకలి ఐలమ్మ మార్కెట్ చైర్మన్ లావుడియా మంజుల భాస్కర్, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ కారు పోతుల వేణు, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మాజీ ఎంపీపీ లు కారుపోతుల శ్రీనివాస్, గద్దం యాక సోమయ్య, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, వీరమనేని యాకాంతరావు, చిలివేరు కృష్ణ మూర్తి, పులి గణేష్, ఆదినారాయణ, భాస్కర్, భార్గవ్,హరీష్,మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దశ దిశను మార్చేది బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ



బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య

పెద్దవంగర, ఏప్రిల్ 16, (సూర్య న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రజల దశ దిశను మార్చేది బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ అని మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. బుధవారం పెద్దవంగర మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ ఈనెల 27వ తారీఖున వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభలో మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ రాష్ట్ర ప్రజలకు దిశా నిర్దేశం చేస్తారని, ఈ సభతో రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుడుతుందని, బిజెపి, కాంగ్రెస్ చేసే అన్యాయాలను, అక్రమాలను బయట పెట్టడంతో పాటు, ప్రజలను నమ్మించి నయవంచన చేస్తూ గ్యారెంటీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ప్రజలతో దోబూచులాడుతున్నాయని, ప్రతి విషయంపై కూలంకషంగా ప్రజలకు కేసీఆర్ వివరించి చెప్పడం జరుగుతుందని, బిఆర్ఎస్ శ్రేణులంతా అధిక సంఖ్యలో పాల్గొని పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, నాయకులు శ్రీరాం సుధీర్, వేముల రఘు, జ్ఞానేశ్వర్ చారి, ఎండి ముజీబుద్దిన్, కృష్ణారెడ్డి, షరబుద్దిన్, రామ్మూర్తి, అన్నపురం రవి, ధరావత్ బీమా, బాలు, పటేల్ నాయక్, వీరన్న, విజయ, శ్రీనివాస్, చిలుక బిక్షపతి, అనుదీప్, మైలపాక అనిల్, రాజు, కార్తీక్, సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా ,కబ్రస్తాన్ కు ప్రహరీ గోడ మంజూరు

**ఈద్గా, కబ్రస్తాన్ ప్రహరి గోడల నిర్మాణానికి నిధులు!**

**మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాజా!**



ఆత్మకూరు : ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల కేంద్రంలోని ఈద్గా కబ్రస్తాన్ల చుట్టూ ప్రహరి గోడల నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్లు కాంగ్రెస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎమ్ డి ఖాజా తెలిపారు. బుధవారం ఆత్మకూరు మైనార్టీ సెల్ అధ్యక్షులుఖాజా,జామా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే రేవ్నురి ప్రకాష్ రెడ్డిని, వరంగల్ కూడా చైర్మన్ ఇనగా ల వెంకట్రాంరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఖాజా మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి ల చొరవతో ప్రహరీ గోడల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలియజేశారు మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జమా మజీద్ అధ్యక్షులు ఎమ్ డి పసి ఎమ్ డి నసీరుద్దీన్ ఎమ్ డి రియాజ్ ఎమ్ డి ఫయాజ్,, ఎమ్ డి యాకుబ్ పాషా సలేమ, ఎమ్ డి చాంద్ పాషా ఎమ్ డి మదా ర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వ్యాపారాలు చేస్తేకఠిన చర్యలు తప్పవు

**ఎస్సై రమేష్ బాబు**

**పట్టుబడ్డ నలుగురిపై కేసు నమోదు.**



నెల్లికుదురు ఏప్రిల్ 16 మేజర్ న్యూస్(సూర్య) అక్రమ వ్యాపారాలు చేస్తేకఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రమేష్ బాబు అన్నారు.బుధవారంమండల కేంద్రంలోని క్రాస్ రోడ్ వద్దవాహనాలు తనిఖీ చేయగాబొలెరో వాహనంలో 25 క్వింటాల నల్ల బెల్లం,పట్టికనుపోలీసులుస్వాధీనంచేసుకున్నారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూఉదయం పెట్రోలింగ్ చేస్తుండగానల్ల బెల్లం తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకుతనిఖీనిర్వహించగాబీదర్ నుండి మహబూబాబాద్ చుట్టుపక్కల గ్రామాలలో నాటు సారాతయారు చేసే వారికి గాంధీనగర్ తండా కి చెందిన బాధావత్ సురేష్,రాయకుండా తండా కు చెందినబుక్య చందు,కోమటి పెల్లికి చెందిన సపవటుసంతోష్,జగ్య తండాకు చెందిన కేలోతుహరిసింగ్ బొలెరో వాహనంలో48 బస్తాల నల్లబెల్లం,రెండు బస్తాల పట్టికసుమారు రెండు లక్షల 50 వేలవిలువ గలవాటిని తరలిస్తుండగా పట్టుకునివాహనాన్ని సీజ్ చేసినలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ఎస్ఐ వెంట రవీందర్ తదితరులుఉన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం అమలు





**-వేసవి త్రాగునీరు సరఫర యాక్షన్ ప్లాన్ పై ప్రత్యేక అధికారుల సమావేశాలు**

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, ఏప్రిల్ 16,మేజర్ న్యూస్ (సూర్య):ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలు దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలు ప్రభుత్వ సూచనలు ప్రకారం అధికారులు వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లాలోని అన్ని మండలల ప్రత్యేక అధికారులుక్షేత్రస్థాయిలో ముందస్తు సమ్మర్ యాక్షన్ ప్లాన్ త్రాగునీరు సరఫరా, రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై మండలాల వారిగా పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ విస్తరణ అధికారులు, తహసిల్దార్స్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారులు గ్రామీణ మంచినీటి సరఫరా, విద్యుత్, సంబంధిత అధికారులతో కలిసి ప్రత్యేక అధికారులు మండల కార్యాలయాలలో సమావేశాలు బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. వేసవి కాలం నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ప్రజలకు త్రాగునీరు సరఫరాలో ఆటంకం కలగకుండా చూసుకోవాలనీ, సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పంచాయతీరాజ్ ,మిషన్ భగీరథ ,మున్సిపల్, తదితర సిబ్బంది క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలన్నారు. స్థానిక త్రాగునీటి వనరులను సంరక్షించాలని ఎట్టి పరిస్థితుల్లో త్రాగునీరు వృధా చేయకుండా ముందస్తు ప్రణాళికలు ప్రకారం ఉండాలని సూచించారు. జిల్లాలోని మున్సిపల్ పరిధి, (1320) హ్యాబిటేషన్స్ లలో త్రాగునీరు ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు.నెల్లికుదురు మండలం ప్రత్యేక అధికారి జి.మరియన్న,డోర్నకల్ మండల ప్రత్యేక అధికారి నరసింహమూర్తి,మరిపెడ మండలం ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, నరసింహాల పేట మండలం ప్రత్యేక అధికారి ప్రేమ్ కుమార్,కొత్తగూడ మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్,బయ్యారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తొర్రూరు మండల ప్రత్యేక అధికారి ఏడీఏ ,దంతాలపల్లి మండల ప్రత్యేక అధికారి వీరన్న,తదితర జిల్లా అధికారులు కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో రాజకీయం..!



**అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో రాజకీయం..!**

**దళితులను మోసం చేసిన పార్టీ బి ఆర్ ఎస్**

**అంబేద్కర్ వ్యతిరేకి మాజీ జెడ్పీ చైర్మన్..?**

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు**

భీమదేవరపల్లి, ఏప్రిల్ 16(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో ఏప్రిల్ 14న నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలను రాజకీయం చేయడం తగదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు అన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో హనుమకొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా మండలంలోని ముల్కనూరులో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ జయంతి ఉత్సవాల నుంచి గులాబీ పార్టీ శ్రేణులు సభా మర్యాదను పాటించకుండా అర్ధాంతరంగా వెళ్లిపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాల కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సమావేశంగా అభివర్ణించడం సరికాదని, అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ కు రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ నే అని గుర్తు చేశారు. దళితులను మోసం చేసిన పార్టీ బి ఆర్ ఎస్ అని, భీమదేవరపల్లి మండలంలో ఎంతమందికి దళిత బంధు ఇప్పించారో చెప్పాలన్నారు. దళితులపై కక్ష కట్టి, వారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు. అన్నిటికీ తమ వద్ద సాక్షాధారాలు ఉన్నాయని చెప్పారు. అధికార బలంతో అమాయకుల పై సుధీర్ కుమార్ చేసిన ఆగడాలకు హద్దు లేదన్నారు. నోరు ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో పోరాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు. పదవులు ఎవరికి శాశ్వతం కాదని, మాజీ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ ఇంకా అధికారంలోనే ఉన్నట్లు భ్రమ పడుతున్నాడని ఎద్దేవా చేశారు. అంబేద్కర్ వ్యతిరేకి అయిన సుధీర్ కుమార్ పై దళితులు మండిపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మాడుగుల ఎజ్రా, కాంగ్రెస్ నాయకులు ఆదరి రవీందర్, మాచర్ల సదానందం, డబ్బా శంకర్, నారగోని నరేందర్, పోగుల శ్రీకాంత్, గుడికందుల రాజు, దస్తరి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు పట్టువస్త్రాలు అందజేసి ఆశీర్వాదం





దేవరుప్పుల ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింత రవి - ఐలమ్మ కుమారుడు ఉపేందర్ - అనూష వివాహం మండల కేంద్రంలోని భార్గవి గార్డెన్స్ లో, మండలంలోని మన్ పహాడ్ గ్రామానికి చెందిన బస్వ శ్రీనివాస్ - పద్మ కూతురు ప్రతిమ - అనిల్ వివాహం మండల కేంద్రంలోని అక్షర గార్డెన్స్ లో నిర్వహించగా ఈ యొక్క వివాహ వేడుకలకు వేరువేరుగా పార్టీ నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు అందజేసి అక్షింతలు వేసి ఆశీర్వదించిన మాజీ పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు. వారి వెంట జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మండల నాయకులు కూతాటి నరసింహులు కోతి ప్రవీణ్ గడ్డం రాజు వర్రె మధు బిల్ల యాదవరెడ్డి చింత సోమయ్య శ్రీనివాస్ దామెర బిక్షపతి బస్వ సోమనర్సయ్య కత్తుల సుధాకర్ యువజన నాయకులు చింత పరశురాములు గుండె రమేష్ నలుగురి పరుశరాములు బూడిద ప్రశాంత్ గాదరి శ్రీకాంత్ చింత నరేందర్ ప్రవీణ్ శ్రీరామ్ జలగం నరేష్ మహేందర్ శేఖర్ అరుణ్ ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా నిలుస్తుంది



## అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని ఓదార్పు
## - ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

దేవరుప్పుల ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూకట్ల సాయిలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి బుధవారం పార్టీ నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి కూకట్ల సాయిలు చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని ఆ కుటుంబాలను ఆదుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు భాగాల మాలతి రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షులు కూకట్ల కొమురయ్య మాజీ సర్పంచ్ పులిగిల్ల మల్లయ్య దావెర అనిల్ రామచంద్రు నాయక్ గనుపాక ప్రదీప్ మాసంపల్లి నరసయ్య కాంటూరి నరసింగరావు పులిగిల్ల అఖిల్ గాదరి పాల్సన్ దండు వెంకన్న అంబటి రాంరెడ్డి కదం యాదయ్య గ్రామ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ కార్యదర్శిగా గోపు లక్ష్మీకాంత్



ఇనుగుర్తి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల, గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్,వర్కర్స్, పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా గోపు లక్ష్మీ కాంత్ మంగళవారం ఎన్నికయ్యారు.ప్రస్తుతం ఈయన ఇనుగుర్తి మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు.తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ వద్దెబోయిన శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ మొహమ్మద్ రఫీ,తెలంగాణ పంచాయితీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు నాగవేల్లి రంజిత్ కుమార్,టీఎస్పీపిఎస్ఇయు జిల్లా అధ్యక్షులు పూసపాటి నాగమునిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గొపు లక్ష్మీ కాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని,ముఖ్యంగా సిపిఎస్ ను రద్దు చేయాలని, పెండింగ్ లో ఉన్న డిఏలను ఇవ్వాలని అన్నారు.పిఆర్సి ప్రకటించి,ఉద్యోగులకు సంబంధించిన గత సంవత్సర కాలంగా ఉన్న సప్లమెంటరీ బకాయిలను చెల్లించాలని,అన్ని హాస్పిటల్స్ లో ఈహెచ్ఎస్ అమలు చేయాలని,పెన్షనర్ ల బకాయిలు తక్షణమే ఇవ్వాలని, కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు ప్రతి నెల 1వ తేదీనే చెల్లించాలని ,ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## కరెంట్ షాక్ కు గురై వృద్ధురాలి మృతి



ఇనుగుర్తి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ (సూర్య): విద్యుదాఘాతంతో నాగేల్లి ఉప్పలమ్మ (65) అనే వృద్ధురాలు బుధవారం మృతి చెందిన సంఘటన ఇనుగుర్తి మండల కేంద్రంలో చోటుచేసుకుంది.స్థానిక ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం గాలి బీభత్సం సృష్టించడంతో బుధవారం తెల్లవారుజామున సుమారు 3:00 గంటల ప్రాంతంలో ఇళ్లలోకి వెళ్లే లో టెన్షన్ కరెంటు సర్వీస్ వైర్ తెగి ఇంటి ముందు ప్రాంగణంలో పడగా అది గమనించని నాగేల్లి ఉప్పలమ్మ తెల్లవారుజామున నిద్ర నుండి లేచి బయటకు రావడంతో కరెంటు తీగ కాళ్లకు తగిలి షాక్ కొట్టి అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది.ఆమె మరణంతో ఎన్నో ఏళ్లుగా మంచానికే పరిమితమైన తన భర్త వెంకటయ్య పరిస్థితిని చూసి గ్రామ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.తన కోడలు యాకలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి
## అంగన్వాడి సూపర్వైజర్ -కందుల శ్రీదేవి



నడికుడ ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ సూర్య:నడికుడ మండలం చర్లపల్లి గ్రామంలోని అంగన్వాడి 1,2 కేంద్రాలను బుధవారం అంగన్వాడి సూపర్వైజర్ కందుల శ్రీదేవి సందర్శించారు. ఈ సందర్భంగా సౌత్ ఆఫ్రికా లో ఉంటున్న ఎన్ రెడ్డి మనిషా భగవాన్ రెడ్డిల ముద్దుల కూతురు హన్విక రెడ్డి బర్త్ డే సందర్భంగా చర్లపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ కు జారుడు బల్లను బహుమతిగా అందజేయడం జరిగింది. ఈ జారుడుబల్లను అంగన్వాడి సూపర్వైజర్ కందుల శ్రీదేవి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసి ఉల్లాసానికి దోహదపడతాయని, ఈ జారుడు బల్ల చిన్న పిల్లలకు చాలా సంతోషాన్ని కలిగిస్తుందని, క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి,నందిపాటి సంధ్య చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజ్ కుమార్, మేకల సత్యపాల్, ఆయాలు సుశీల,అరుణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సెయింట్ ఫార్మసీ కళాశాలలో ఫార్మసిటికల్ టెక్నికల్ ట్రైనింగ్.






హసన్పర్తి, ఏప్రిల్16, మేజర్ న్యూస్ (సూర్య).సెయింట్ పీటర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్స్ సైన్సెస్ ఐ పి ఏ బ్రాంచ్ హనుమకొండ కళాశాల నందు ఫార్మసిటికల్ టెక్నికల్ ట్రైనింగ్ అండ్ జి ఎం పి ఫర్ ఏ పి టి ఎస్ అనే అంశంపై జాతీయ సెమినార్ బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్నో సెంట్రల్ డ్రగ్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ ప్రొఫెసర్ డాక్టర్ అశుతోష్ దీక్షిత్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమం బి ఫార్మసీ 3 వ, 4 వ సంవత్సరం విద్యార్థులు తమ ఫార్మసీ విద్యాభ్యాసం ముగిసిన వెంటనే పరిశ్రమలలో గొప్ప స్థానాలను పొందడంలో సహాయ పడుతుందన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీ దుర్కే, టి జైపాల్ రెడ్డి చైర్మన్ మరియు స్పీకర్స్ డాక్టర్ అశుతోష్ దీక్షిత్ జనరల్ మేనేజర్ క్వాలిటీ అస్యూరెన్స్ ఎ సొల్యూశాన్ ఫార్మ సిటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అమర్నాథ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మొదటగా చైర్మన్ టి. జైపాల్ రెడ్డి పరిశ్రమ విద్యా వ్యక్తిత్వ వికాసం నాయకత్వం నాణ్యత గురించి విలువైన అంశాలు వివరించారు ఫార్మా పరిశ్రమల్లో 29 సంవత్సరాల అనుభవం కలిగి ఉన్నారు, ఈయన విద్యార్థుల కోసం ఐ సి హెచ్ క్యు 7 శిక్షణ ఏ పి ఐ తయారీ పద్ధతులు, జి ఎం పి మార్గదర్శకాలు గురించి సవివరంగా వివరించారు ఏ పి ఐ తయారీలో ఉపయోగించే పరికరాలు యుటిలిటీల రూపకల్పన ఇన్ ప్రాసెస్ నియంత్రణలు ఏ పి ఐ లా నాణ్యత మరియు స్థిరత్వాన్ని నిర్ధారించడం ఇటువంటి విషయాలపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారు.డాక్టర్ ఆశితోష్ దీక్షిత్ గారు విద్యార్థుల ఉద్దేశించి ఐ సి హెచ్ క్యు 7 మార్గదర్శకాలు ఏ పి ఐ తయారీ పద్ధతులు, జి ఎం టి మార్గదర్శకాలు అనగా ఫార్మా పరిశ్రమల లో ఏ పి ఐ తయారీ పరికరాలు తయారీ విధానం నాణ్యతను మెరుగుపరచడం, మార్కెటింగ్ ఔషధాల తయారీలో ఫార్మా పరిశ్రమలు ఉపయోగించే ఉన్నత తయారీ ప్రమాణాలు సౌకర్యాలు పరికరాలు మరియు యుటిలిటీల రూపకల్పన శుభ్రపరచే పరికరాలు ఐ సి హెచ్ మార్గదర్శకాల ఉపయోగ డాక్యుమెంటేషన్ ప్రాముఖ్యత గురించి సవివరంగా తెలియజేశారు ఔషధాల తయారీలో ఉపయోగించే పరికరాల పని విధానాన్ని వీడియో రూపంలో చక్కగా తెలియజేశారు, విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగాల్లో గొప్ప స్థానాన్ని పొందేందుకు కావలసిన అంశాలు మెలుకువలు ఇంటర్వ్యూలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే విజ్ఞానాన్ని గొప్పగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మండల పద్మశాలి సేవా సంఘ నాయకుల సమీక్ష సమావేశం.. కార్యవర్గ సభ్యులను సన్మానించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చందా మల్లయ్య.



నడికుడ ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ సూర్య:నడికుడ మండల కేంద్రంలో మండల స్థాయి పద్మశాలి సేవా సంఘం నాయకుల సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశాలి సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చందా మల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పద్మశాలి సేవా సంఘం సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసుకుందామని అన్నారు. అనంతరం నడి కూడా మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి వంగ రవీందర్. మరియు కోశాధికారి పెగడ ఓం ప్రకాష్. లను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం నాయకులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులను పరిశీలించిన డిపిఓ





తరిగొప్పుల ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ సూర్య ప్రభుత్వ ఆదేశాలు తప్పకుండా పాటించాలని జిల్లా పంచాయతీ అధికారి స్వరూప అన్నారు తరిగొప్పుల మండలంలోని అంకుషపూర్ గ్రామపంచాయతీ సాధారణ పరిశీలనలో భాగంగా బుధవారం రోజున హాజరై రికార్డులను పరిశీలించి గ్రామంలో వందకు వందశాతం పన్నును వసూలు చేసి ఎస్ టి వో లో జమ చేయడం పట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శిని అమరేందర్ ను అభినందించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు మూడవ అంగన్వాడి సెంటర్లో జరుగుతున్న పోషణ పక్షం కార్యక్రమంలో హాజరై మాతా శిశు సంరక్షణకై ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేయాలని అంగన్వాడీ కార్యకర్తలకు తెలిపిందన్నారు వాటిని సక్రమంగా నిర్వహించాలని టీచర్లకు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలకు బలవర్ధకమైన ఆహారం అందించాలని పచ్చదనం పరిశుభ్రత పట్ల ప్రత్యేకమైన చొరవ చూపించాలని అధికారులకు అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ మాలతి అంగన్వాడి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ పక్షం





తరిగొప్పుల ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య) తరిగొప్పుల మండల కేంద్రంతోపాటు బొంత గట్టు నాగారం కొత్తతండ పోతారం అక్కరాజు పల్లి అంకుశాపూర్ అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ మిల్లెట్స్ చిరుధాన్యాలు మొలకెత్తిన విత్తనాలు స్థానికంగా దొరికే ఆకుకూరలు కూరగాయల లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. పిల్లలకు అన్న ప్రాసన ఆరోగ్యం పట్ల పిల్లల తల్లుల చేత ప్రతిజ్ఞ చేశారు ప్రతి ఇంట్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని తాజా కూరగాయలు పండ్లు ఆకుకూరలు తీసుకోవాలని గర్భిణీ స్త్రీలు ప్రతినెల క్రమం తప్పకుండా బరువు చూయించుకోవాలని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఐరన్ కాల్షియం మాత్రలు అవసరం మేరకు తీసుకుంటే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు తల్లులు కిషోర బాలికలు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గన్ని అభివృద్ధి చేస్తున్నాను అని చెప్పనుచేసి చూపిస్తా....



## ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం -ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మా విషయంలో చిల్లర ప్రచారాలు మానుకో మా కుటుంబ విషయాలు నీకెందుకు విరుచుకుపడ్డ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి

పాలకుర్తి ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి దాదాపు రూ.450 కోట్లు నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు. పాలకుర్తిలోని 50 పడకల ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయడంతో పాటు, రాయపర్తిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించామని చెప్పారు. పెద్దవంగారాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండటం వల్ల, వాటికి స్వంత భవనాలు నిర్మించేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.
తమ పాలనలో చేస్తున్న అభివృద్ధిని చూసే రోజులు త్వరలోనే వస్తాయని చెబుతూ, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఉద్దేశించి ఘాటుగా విమర్శించారు. ఇన్ని రోజులు ఏం అభివృద్ధి చేశావో చెప్పాల్సిన అవసరం లేదు, నేను అభివృద్ధి చేసి చూపిస్తా, అని పేర్కొన్నారు. పాలకుర్తి మండలంలోని చెన్నూరు రిజర్వాయర్ పనులను తన బాధ్యతలోనే పూర్తిచేస్తానని తెలిపారు. పైగా, రిజర్వాయర్ అంశంపై మరోసారి చర్చకు సిద్ధంగా ఉన్నానని, దయాకర్ రావు సిద్ధంగా ఉంటే ముందుకురావాలని సవాల్ విసిరారు.తన నియోజకవర్గ అభివృద్ధే తన కర్తవ్యం అని స్పష్టం చేసిన ఆమె, “మా కాంగ్రెస్ పార్టీని తక్కువ అంచనా వేయొద్దు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఊరిలో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది,” అని ధీమా వ్యక్తం చేశారు. అంతేకాక, పాలకుర్తి ప్రజల పట్ల తనకు ఎప్పటికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. తక్కువ ధర బియ్యం విషయంలో కొత్త చరిత్ర సృష్టించబోతున్నామని వెల్లడించారు. “పార్టీ కాదు, అర్హతతోనే ప్రజలు ఎన్నుకుంటారు,” అని స్పష్టం చేశారు.
నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఒకే ఏడాదిలో బీఆర్ఎస్ నేతలకు నిద్ర పట్టడం లేదని విమర్శించారు. పాలకుర్తిలో ప్రజలకు స్వతంత్రం వచ్చినట్లుందని వ్యాఖ్యానించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించడం ఖాయమని చెప్పారు. “దయాకర్ రావు, నిన్ను మళ్లీ చిత్తుచిత్తుగా ఓడిస్తాం,” అంటూ స్పష్టంగా హెచ్చరించారు. ఆయన పాలకుర్తిలో దోచుకొని, ఆస్తులను అమెరికాలో దాచి పెట్టాడని ఆరోపించారు. పైగా, కుటుంబ వ్యవహారాల్లో మహిళలపై దయాకర్ రావు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. “నువ్వు తయారు చేసిన కోవర్టులన్నింటికీ అంతు చూస్తాం. నీవు వేసిన పావులా పనిచేస్తున్న వారినీ వదిలిపెట్టం,” అంటూ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గస్థాయి నాయకులు,మండల నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు,యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపి ధాన్యం కోనుగోలు సెంటర్ల వద్దే వడ్లు విక్రయించాలి

డోర్నకల్ ఎప్రిల్ 16: మేజర్ న్యూస్ (సూర్య) కోనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటుందని మానుకోట మార్కెట్ డైరెక్టర్ సాదనాల వెంకటేశ్వర్లు అన్నారు. ఐకేపి ఆద్వర్యంలో మండల కేంద్రంలోని మిర్చిమార్కెట్ యార్డులో ధాన్యం కోనుగొలు కేంద్రాన్ని ఆయన ప్రారంబించారు. రైతుల పండించిన వడ్డను దళ్లారులను ఆశ్రయించి తక్కవ ధర అమ్మకోని నష్టాలకు గురికావోద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కోనుగోలు సెంటర్ల వడ్లను విక్రయించాలని సూచించారు. ఐకేపి ఎపీయం శంకర్, కాంగ్రెస్ నాయకులు బత్తుల శ్రీనివాస్, కాలం రవీందర్, హనుమా,అంగోత్ వెంకన్న,ఖాదర్ బాబా, లక్ష్మన్ తదితరుల పాల్గోన్నారు.



## నేటి నుండి ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు



ఇనుగుర్తి, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నేటి నుండి వచ్చేనెల 14వ తేదీ వరకు నిర్వహిస్తుందని ఇనుగుర్తి ప్రాథమిక పశువైద్యాధికారి రవీందర్ ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామాలలో రైతులకు గల ఎద్దులకు, ఆవులకు,గేదెలకు మరియు మూడు నెలలు వయసు దాటిన దూడలకు కూడా ఈ టీకాలు ఇవ్వవచ్చని అన్నారు. పశు వులు కలిగిన రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాలిచ్చే పశువులకు, చూడి పశువులకు ఈ టీకాలు సురక్షితమని, పశువులకు టీకాలు వేయించి వాటి ఆరోగ్యాన్ని కాపాడాలని అదేవిధంగా టీకాలు వేయడానికి వచ్చిన సిబ్బందికి రైతులు సహకరించాలని కోరారు.

## ఆశా వర్కర్ కుటుంబానికి అండగా నిలిచిన వైద్య ఆరోగ్యశాఖ

### ఆర్థిక సాయం అందించిన డిఎంహెచ్వో డా. అప్పయ్య



భీమదేవరపల్లి, ఏప్రిల్ 16(మేజర్ న్యూస్ సూర్య):అనారోగ్యంతో చనిపోయిన ఆశా కార్యకర్త కుటుంబానికి వైద్య ఆరోగ్యశాఖ అండగా నిలిచింది. తమ వంతుగా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పిహెచ్సి పరిధిలోని చంటయ్యపల్లి గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త అందె స్వరూప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ముల్కనూర్ మెడికల్ ఆఫీసర్ డా.ప్రదీప్ రెడ్డి, స్వరూప కుటుంబ పరిస్థితిని డిఎంహెచ్వో అప్పయ్యకు వివరించారు. ఈ క్రమంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. డిఎంహెచ్వో చొరవతో జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగులు రూ.1 లక్ష 30 వేలు, ఆశా వర్కర్స్ యూనియన్ రూ.50 వేలు, మొత్తం రూ.1 లక్ష 80 వేల రూపాయలను బాధిత కుటుంబానికి బుధవారం డిఎంహెచ్వో అప్పయ్య అందజేశారు. ముందుగా స్వరూప చిత్రపటానికి పూలమాల వేసి డిఎంహెచ్వో అప్పయ్య నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో ఆశా కార్యకర్తలు అందించే సేవలకు వెలకట్టలేమని అన్నారు. స్వరూప కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకొచ్చి సాయం చేసిన ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో మెడికల్ ఆఫీసర్ డా. ప్రదీప్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్స్ అహ్మద్, మంజుల, అశోక్ రెడ్డి, వైద్యులు మౌనిక, నివేదిత, సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఆశా కార్యకర్తల యూనియన్ సభ్యులు పుతిలి, రాజేశ్వరి, కల్పన, రమాదేవి, సునీత, శ్రీవాణి, సుకన్య ఉన్నారు.

# వడగండ్ల వానతో నాగారం గ్రామంలో బీభత్సం..





### తడిసి ముద్దయిన వరి ధాన్యం.
### ఎగిసి పడిన ఇంటి పైకప్పులు..
### బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది కట్కూరి హామీ.

పరకాల రూరల్ ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం నాగారం గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన వడగండ్ల వానతో గాలి దుమారం బీభత్సాన్ని సృష్టించింది. గ్రామంలో దెబ్బతిన్న ఇండ్లను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి పరిశీలించి బాధితులను ఓదార్చారు. గ్రామంలో దెబ్బతిన్న ఇండ్లు బాధితులకు తక్షణ సహాయం అందేలా అధికారులకు సమాచారం పంపాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి ని సూచించారు.నాగారం గ్రామంలో దెబ్బతిన్న ఇండ్ల గురించి స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి బాదితులైన పేరాల కౌసల్య,బాషవేన రవి.లకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని కట్కూరి



దేవేందర్ రెడ్డి. హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి , మెందు కృష్ణమూర్తి, దాసరి వెంకట నారాయణ కాన్గుల బిక్షపతి, మొగిలి, మాచవేన అజయ్, దూలం సంతోష్, మాచవేన చింటూ, బడుగు సదానందం, ఎర్రవేన చక్రం సుద్దపెల్లి శివాజీ,కొడారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయండి



### -టెక్నికల్ సమస్యకు పరిష్కారం చూపండి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16,మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ నియోజకవర్గంలో 2లక్షల లోపు ఉన్న రైతులకు సాంకేతిక సమస్య వల్ల రుణమాఫీ కాలేదు అని రైతులు ఎమ్మెల్యే డా "భూక్య మురళి నాయక్ గారి దృష్టికి తీసుకురాగా దానికి స్పందించిన ఎమ్మెల్యే డా"మురళి నాయక్ మహబూబాబాద్ నియోజకవర్గంలోని రెండు లక్షల లోపు ఉన్న రైతులకు ఎవరెవరికి రుణమాఫీ కాలేదో ఆ రైతుల యొక్క జాబితాను అధికారుల నుండి సేకరించి బుధవారం సచివాలయంలో ప్రభుత్వ అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"మురళీ నాయక్ కలిసి కోరారు.టెక్నికల్ సమస్యల వల్ల తమ నియోజక వర్గంలో 2 లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ జరగలేదని కొన్ని బ్యాంకులు కెనరా బ్యాంక్ , సిండికేట్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్, యూనియన్ బ్యాంక్, ఎస్బిఐ బ్యాంకులలో సాంకేతిక సమస్య కారణంగా దాదాపు 10వేల మంది రైతులకు 2 లక్షల లోపు ఉండి కూడా రుణమాఫీ జరగలేదన్నారు.అంతేకాకుండా అధికారులనుండి సేకరించిన రుణమాఫీ కానీ రైతుల జాబితా ను ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ ప్రభుత్వ సెక్రటరీ రఘునందన్ కి అందజేశారు.దీనికి సానుకూలంగా స్పందించిన సెక్రెటరీ రఘునందన్ రావు ఈ నెల 21తేదీన జరగనున్న బ్యాంకర్ల మీటింగ్ లో మహబూబాబాద్ నియోజక వర్గనికి సంబంధించిన రైతులకు సమస్యను బ్యాంకర్ల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరలోనే రైతుల అందరికి రుణ మాఫీ అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే డా " భూక్య మురళి నాయక్ తెలిపారు.

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి



డోర్నకల్ ఎప్రిల్ 16:మేజర్ న్యూస్ (సూర్య)రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్,తాళ్లూరి హనుమా అన్నారు.

జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా బుదవారం మండలంలోని చాంప్లతండా, ఉయ్యాలవాడ, గుర్రలకుంట గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింస మార్గం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషిని గౌరవించేందుకు కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. గాంధీ శాంతి సందేశం అంబేద్కర్ సామాజిక న్యాయపోరాటం రాజ్యాంగ విలువలను ప్రజలు చేరవేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు.

కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరి చేరవేయాలని సూచించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ కాలం రవిందర్,కాసం శేఃఖర్,గండు బాబు,తాళ్లూరి రమణ,జువ్వాజి రాంప్రసాద్ యాదవ్,మల్లయ్య,మేదరమెట్ట సత్యం,ఉదేయ్ తదితరుల పాల్గొన్నారు.

## నేటి నుండి ఉచిత గాలి కుంటు వ్యాధి టీకాలు



ఆత్మకూరు , ఏప్రిల్ 16 , మేజర్ న్యూస్ (సూర్య):పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి పశువులు, దుక్కి టెద్దులకు, 3 నెలల వయసు పైబడిన దూడలకు ముందస్తుగా గాలి కుంటు వ్యాధి సోకకుండా నివారించడానికి వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమం 2025 మార్చి 15 నుండి మొదలై మే నెల వరకు కొనసాగుతుందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ ధర్మనాయక్ తెలిపారు. కొన్ని శాఖా పరమైన కారణాల వల్ల ఒక్క రోజు ఆలస్యంగా శిబిరం ప్రారంభమైంది. బుధవారం మండలంలోని హౌజుబుజుర్గు, కొత్తగట్టు గ్రామాలలో సుమారు 225 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది . మండలంలోని పశువుల పెంపకం దారులు గాలి కుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పశువుల్లో గాలికుంటు కి జాగ్రత్తగా ఉండాలి.

**పశు వైద్యాధికారి సోమ శ్రీనివాస్.**



నెల్లికుదురు, ఏప్రిల్ 16,మేజర్ న్యూస్( సూర్య ):పశువులకు సోకే గాలికుంటు వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా వుండాలని,వ్యాధి నివారణకు పశు సంవర్ధక శాఖ వైధ్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వ్యాధి నివారణ టీకాలను క్రమం తప్పకుండ పశువులకు వేయించాలని నెల్లికుదురు పశు వైధ్యాధికారి సోమ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ముత్యాలమ్మ గుడి వద్ద ఉచిత టీకాలు వేసే క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులందరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటా తమ పశువులకు టీకాలు వెంచాలని సూచించారు.

## శ్రీ కామాఖ్య పాలి క్లినిక్ అండ్ డయాగ్నస్టిక్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



పాలకుర్తి ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య)శ్రీ కామాఖ్య పాలి క్లినిక్ అండ్ డయాగ్నస్టిక్స్ ను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మరియు శ్రీ జై మా అగోరికాలి ఫౌండర్ అగోరి గురురాజా స్వామీజీ లు ప్రారంభించారు. పాలీ క్లినిక్ యాజమాన్యం మూల వెంకటేశ్వర్లు, బజ్జూరి శ్యాం ప్రసాద్ ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాపార వాణిజ్య సంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సార్ ది అలుపెరుగని పోరాటం




**కేసీఆర్ పేరుకు గులాబీ రంగు వేస్తూ మురిసిపోయిన ఎర్రబెల్లి**

**రజతోత్సవ సభను విజయవంతం చేయాలని వాల్ రైటింగ్**

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

దేవరుప్పుల ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ అలుపెరుగని పోరాటం చేశారని, ముఖ్యమంత్రిగా పదేళ్లు అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని తీర్చిదిద్దారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వరంగల్‌లో ఈ నెల 27న జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామంలో వాల్ రైటింగ్ చేస్తూ బుధవారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి బ్రష్ పట్టి కేసీఆర్ పేరుకు గులాబీ రంగు అద్దుతూ తన అభిమానాన్ని చాటుకుని మురిసిపోయారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రాణాలకు తెగించి పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లపాటు ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించారని, రైతులు, నిరుపేదల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే రజతోత్సవాలకు ఊరూరు నుంచి బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీ ఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కూతాటి నరసింహులు పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు గడ్డం రాజు తదితరులు ఉన్నారు.